


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 12 | ది. 9-4-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 12 | Date : 9-4-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |

# రోడ్ల కనెక్టివిటీతో ఎకనామిక్ యాక్టివిటీ

- పోర్టు కారిడార్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు
- జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం
- గోదావరి పుష్కరాల్లోపే రహదారుల నిర్మాణం... మరమ్మత్తులు
- ఈవీ బస్సుల వినియోగం పెంచి రవాణా వ్యయం తగ్గేలా చర్యలు
- రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు





**అమరావతి,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. జాతీయ రహదారులు రాష్ట్రంలోని పోర్టులతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలను కనెక్ట్ చేసేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. సచివాలయంలో బుధవారం రహదారులు భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగం, వివిధ రాష్ట్రాలను అనుసంధానించేలా జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణంపై సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్రంలో రహదారుల నిర్వహణ పటిష్టంగా ఉండాలి. మొత్తంగా 45,433 కిలోమీటర్ల మేర రోడ్లు ఉంటే... వాటిల్లో ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేయాల్సి ఉంది. ప్రజలకు రోడ్ల వల్ల ఇబ్బంది లేకుండా చూడాలి. రోడ్ల నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియగా చేపట్టాలి. ఎక్కడైనా రోడ్లకు గుంతలు పడితే... వాటినే వెంటనే సరిదిద్దితే ఇక ఇబ్బందులు ఉండవు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలాంటి పద్ధతులను అవలంబిస్తున్నారనే అంశాన్ని అధ్యయనం చేయాలి. ఆర్ అండ్ బీ రహదారుల మెయింటెనెన్స్ కోసం నిధుల కొరత లేకుండా చూడాలి. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలి. రహదారి నిర్వహణకు ప్రామాణికతను నిర్దేశించాలి. స్థానికంగా భౌగోళిక పరిస్థితులు, వాతావరణం అంశాలను పరిగణనలోకి తీసుకుని రోడ్ల నిర్వహణలో చర్యలు చేపట్టాలి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, బ్లాక్ కాటన్ సాయిల్ ఉన్న చోట హైబ్రీడ్ మోడల్ లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్ల నిర్మాణం చేపడితే బాగుంటుంది. కాలువలు ఉన్న 570 కిలోమీటర్ల మేర రహదారులు పదే పదే ధ్వంసం అవుతున్నాయి. ఇలాంటి ప్రాంతాల్లో ఏ మెటీరియల్‌తో రోడ్ల నిర్మాణం జరిగితే బాగుంటుందనేది ఆలోచన చేయాలి. దీనిపై యూనివర్శిటీల్లో అధ్యయనం చేయిస్తే కొత్త ఆవిష్కరణలు వస్తాయి. గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టండి. గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మొత్తంగా 471 గ్రామాల్లో రోడ్లను మరమ్మత్తులు చేపట్టాలి. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రోడ్ల అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా పనులు చేపట్టాలి. పుష్కరాలకు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రూ.400 కోట్లతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలి. దీని కోసం సాస్కీ నిధులను వినియోగించుకోవాలి. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు ఇవ్వాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని' అని సీఎం సూచించారు.

**పోర్టుల అనుసంధానానికి ప్రాధాన్యత..** "రాష్ట్రంలోని పోర్టులను కనెక్ట్ చేసేలా జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఆర్థిక లావాదేవీలకు కేంద్రంగా పోర్టులు ఉన్నాయి. పోర్టులను కనెక్ట్ చేసేలా పశ్చిమ భారతంలో గుజరాత్ మోడల్ అలానే ఉంది. తూర్పు భారతంలో తీర ప్రాంతం, పోర్టుల విషయంలో ఏపీ కీలకంగా ఉంది. ఈస్ట్-వెస్ట్ కారిడార్ గా జాతీయ రహదారుల నిర్మాణం జరగాలి. ఈ రకమైన కనెక్టివిటీని పెంచడం ద్వారా లాజిస్టిక్స్ వ్యయం గణనీయంగా తగ్గించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలి. లాజిస్టిక్స్ రంగాన్ని రాష్ట్రంలో అభివృద్ధి చేసేలా పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలి. దీని నిమిత్తం ఏపీ లింక్ ద్వారా ఆర్థిక వనరుల్ని సమకూరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. మౌలిక సదుపాయాల ద్వారా సామాన్యుడికి సౌకర్యాలు పెరగాలి, ఇదే సమయంలో ఆర్థిక లావాదేవీలు జరగాలి. ప్రభుత్వం ప్రజాధనాన్ని అభివృద్ధి కోసం ఖర్చు చేస్తోంది. ప్రతి పైసా సద్వినియోగం కావాలి. అత్యుత్తమ ఫలితాలు రావాలి. ప్రస్తుతం 73 శాతం కార్గో రోడ్ రవాణ ద్వారానే వెళ్తోంది. రైల్వే ద్వారా వెళ్లే కార్గో వ్యయం తక్కువగా ఉన్నట్టే రహదారుల కార్గో వ్యయం కూడా తగ్గాల్సిన అవసరం ఉంది. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టుల మధ్యనున్న ప్రాంతాలను అనుసంధానిస్తూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలి.

# జనగణన నమోదు చాలా సులువు

- https://se.census.gov.in ను సందర్శించండి
- తొలి దశలో మీ ఇల్లు, సౌకర్యాల వివరాలను పూర్తి చేయండి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి జనగణన నమోదును వివరించిన కేంద్ర జనగణన అధికారులు
- డిజిటల్ విధానంలో ఇల్లు, సౌకర్యాల వివరాలను నమోదు చేసిన కేంద్ర మంత్రి





**హైదరాబాద్,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** జనగణన అధికారుల ప్రమేయం లేకుండానే ఇంట్లో నుండే డిజిటల్ విధానంలో సొంతంగా ప్రతి ఒక్కరూ జనగణన వివరాలను నమోదు చేసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈనెలలో ప్రారంభమైన జనగణనలో భాగంగా తొలిదశలో హౌజ్ లిస్టింగ్ (ఇంటి వివరాలు), హౌజింగ్ సెన్సెస్ (ఇంట్లోని సౌకర్యాల) వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. అందు కోసం https://se.census.gov.in వెబ్ సైట్ సందర్శించాలని సూచించారు. ఈరోజు జాతీయ రిజిస్ట్రార్ జనరల్, జనాభా గణాంకాల కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్, జాయింట్ డైరెక్టర్ దీరజ్ జైన్ తోపాటు ఆ విభాగానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు న్యూఢిల్లీలోని కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసానికి విచ్చేశారు. జనగణనలో భాగంగా తొలిదశలో చేపడుతున్న హౌజ్ లిస్ట్, హౌజింగ్ సెన్సెస్ వివరాలను వివరించారు. తొలిదశలో లోకేషన్ డిటైల్స్, ఒక కుటుంబం ఉండే ఇల్లు, ఆఫీస్, సౌకర్యాల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంట్లోనుండే స్వీయ ఎన్యుమరేషన్ ను నమోదు చేసుకునేందుకు వెబ్ సైట్ ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ డిజిటల్ విధానంలో సొంతంగా తన ఇల్లు, ఇంట్లోని సౌకర్యాల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో డిజిటల్ విధానంలో జనగణన నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. తద్వారా భారత అభివృద్ధిని మరింత వేగవంతం చేసి, వికసిత భారత్ లక్ష్య సాధనకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో ఈ మహత్తర జాతీయ కార్యక్రమాన్ని కాగితాలతో పనిలేకుండా డిజిటల్ సాధనాలతో నిర్వహించడం, పౌరులకు స్వీయ-ఎన్యూమరేషన్ అవకాశాన్ని కల్పించడం ద్వారా జనగణన దిగ్విజయవంతం అవుతుందని అన్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ప్రజలు స్వీయ-ఎన్యూమరేషన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను సమర్పించేందుకు ముందుకు వస్తుండటం సంతోషదాయకమని చెప్పారు. ప్రతి ఒక్కరూ అధికారిక పోర్టల్ https://se.census.gov.in ను సందర్శించి స్వీయ-ఎన్యూమరేషన్ పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ 87వ రోజు ప్రజాదర్బార్

- వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి హామీ




**మంగళగిరి,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** కష్టాల్లో ఉన్న వారికి నేనున్నానంటూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇస్తున్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 87వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలపై పార్టీ కార్యాలయానికి తరలివచ్చిన సామాన్యులు, పార్టీ కార్యకర్తలను మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలపై వారి నుంచి వినతులు స్వీకరించారు. సౌత్ కోస్ట్ రైల్వే ఏర్పాటు నేపథ్యంలో విజయవాడలోని లోకో పైలట్ల గాలా(సికింద్రాబాద్) డిపోను తరలించకుండా విజయవాడలోనే కొనసాగించేలా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. విజయవాడ బోర్డును కొండపల్లి నుంచి మోటమర్రికి పెంచడం వల్ల గత 17 ఏళ్లుగా విజయవాడలో ఉన్న సికింద్రాబాద్(గాలా) డిపో ఉనికి సందిగ్ధంలో పడిందని, డిపోను మోటమర్రికి లేగా డోర్నకల్ కు తరలిస్తారనే ప్రచారంతో సుమారు 500 కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయనే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న దినసరి వేతన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ దినసరి ఉద్యోగుల కమిటీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష ను కలిసి కోరారు. కోవిడ్ వల్ల నష్టపోయిన హైర్ బస్ యజమానుల బస్సులకు రీప్లేస్ మెంట్ కల్పించి ఆదుకోవాలని ఏపీ హైర్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. నంద్యాల జిల్లా మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో తమకు వంశపారంపర్యంగా సంక్రమించిన 2.63 ఎకరాల భూమిని శిరిగిరి చంద్రమౌళీశ్వర రెడ్డి ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని కర్నూలు జిల్లా గుండంపాడుకు చెందిన ఎస్.చిన్న శివమ్మ మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**SUR NAME CHANGE**

I'm ,Borra Revathi (Old sur name) W/o.Borra . Siva Prasad ,D/No. 15/207-24-1, Devunicheruvu ,Machavaram, Machilipatnam, Krishna District, AP.,PIN - 521001 have changed my name to JANNU Revathi (New sur name) for all purposes

# యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం: మంత్రి సవిత

- ఎంఎస్ఎంఈల అభివృద్ధితో ఉపాధి అవకాశాలకు ఊతం
- ఈడబ్ల్యూఎస్ వర్గాలకు పారిశ్రామిక అవకాశాలతో సాధికారత





**అమరావతి (ఏఎన్‌యూ),ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి మరికొందరికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చే యువతకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. నాగార్జున యూనివర్సిటీలోని డాక్టర్ హెచ్.హెచ్. డైక్‌మన్ ఆడిటోరియంలో ఈడబ్ల్యూఎస్ వర్గాలకు వ్యాపార, పారిశ్రామిక అవకాశాలపై నిర్వహించిన ఒకరోజు అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఎంఎస్ఎంఈ పార్కులు కీలకమని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి, వారిని పారిశ్రామిక రంగంలోకి తీసుకురావడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించగా, ఇప్పుడు ఉపాధి సృష్టిపై దృష్టి పెట్టామని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ వర్గాల్లో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సవిత స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి జరుగుతోందన్నారు. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని, కేవలం 22 నెలల్లోనే రూ.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, పెట్టుబడిదారులకు త్వరితగతిన అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. ఈ పార్కుల్లో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకొచ్చే ఈడబ్ల్యూఎస్ యువతకు బీసీ సంక్షేమ శాఖ ద్వారా అండగా ఉంటామని తెలిపారు. ఆసక్తి ఉన్న యువత డీపీఆర్‌లతో ముందుకొస్తే సబ్సిడీ రుణాలు, శిక్షణ, ఉత్పత్తి నిర్వహణపై మార్గదర్శకత్వం అందిస్తామని చెప్పారు. యువతే దేశ భవిష్యత్తు అని, వారు అవకాశాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక రంగంలోకి రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. మహిళలు కూడా పారిశ్రామిక రంగంలో ముందుకు వస్తే రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. సునీత మాట్లాడుతూ యువత కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలకే పరిమితం కాకుండా, తామే వ్యాపారాలు ప్రారంభించి ఉద్యోగ దాతలుగా మారాలని సూచించారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు "ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త" లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎంఈ, రతన్ టాటా హబ్ ద్వారా అవసరమైన మార్గదర్శకత్వం, సహాయం అందిస్తామని తెలిపారు. ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈవో విశ్వమనోహరన్ మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ముందుకొచ్చే వారికి వివిధ రకాల సహాయం అందిస్తున్నామని, పారిశ్రామికీకరణతోనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన తొమ్మిది స్టాళ్లను సందర్శించి, పరిశ్రమల అభివృద్ధికి అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు.

# రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడమే చంద్రబాబు లక్ష్యం: జగన్



**తాడేపల్లిగూడెం,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** రాజధాని విషయంలో తమ పార్టీ ఒక స్పష్టమైన, ఆచరణాత్మకమైన ప్రణాళికతో ఉందని వైసీపీ అధినేత జగన్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ కేడర్ సమావేశంలో పాల్గొన్న ఆయన, అమరావతి ప్రాజెక్టును ఒక 'దోపిడీ గని'గా అభివర్ణిస్తూ 'మావిగన్' ప్రతిపాదనపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడమే చంద్రబాబు లక్ష్యమని జగన్ ఆరోపించారు. కేవలం కాంట్రాక్టుల ద్వారా కమీషన్లు దండుకోవడానికే అమరావతిని తెరపైకి తెచ్చారని, ఇది ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. రాజధానికి సంబంధించి ఆయన రెండు ప్లాన్లను సూచించారు. విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా, అమరావతిని శాసన రాజధానిగా ఉంచడాన్ని మంచి ఆప్షన్ గా చెప్పారు. ఒకవేళ వికేంద్రీకరణ వద్దనుకుంటే... మచిలీపట్నం, విజయవాడ, గుంటూరులతో కూడిన 110 కిలోమీటర్ల కారిడార్‌ను (మావిగన్) రాజధానిగా అభివృద్ధి చేయాలని సూచించారు. అమరావతి కోసం రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేసే బదులు, అందులో కేవలం 10 శాతం పెడితే 'మావిగన్' ప్రాంతంలో అద్భుతమైన మౌలిక వసతులు కల్పించవచ్చని జగన్ వివరించారు. హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో చదరపు అడుగు ధర రూ. 4,500 ఉంటే, అమరావతిలో రూ. 14,000 కట్టబెడుతున్నారని, ఇది అతిపెద్ద దోపిడీ అని ఆయన ధ్వజమెత్తారు. అభివృద్ధి కేవలం ఒకే చోట కేంద్రీకృతం కాకూడదని, అమరావతి వెనుక ఉన్నది కేవలం సంపన్నుల ప్రయోజనాలేనని జగన్ తన కేడర్‌కు వివరించారు.

# తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన..



**హైదరాబాద్/అమరావతి,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాల్లోని వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్ వచ్చింది. రెండు రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములు, మెరుపులతోపాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి తెలంగాణ, రాయలసీమతోపాటు తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉత్తర, దక్షిణ ద్రోణి ఏర్పడిందని పేర్కొంది. దీని ప్రభావంతో ఏపీలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు చేసింది.

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం..** బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు వేగంతో వీస్తాయని చెప్పింది. ఇక గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వివరించింది.

**దక్షిణ కోస్తా ఏపీలో..** బుధ, గురు వారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందంది. ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయంది. శుక్రవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందంది.

**రాయలసీమలో..** బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది. గురు, శుక్ర వారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది.

**తెలంగాణలో రాగల మూడు రోజుల వాతావరణ పరిస్థితులు..** ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో ఉపరితల చక్రవాత ఆవర్తనం సముద్ర మట్టం నుంచి 0.9 కిలోమీటర్ల ఎత్తులో బుధవారం ఏర్పడిందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# బాచుపల్లిలో ఘోర ప్రమాదం

**హోర్డింగ్ స్తంభాన్ని ఢీకొట్టి యువకుడు మృతి!**
**అతివేగం, అజాగ్రత్తే కారణమన్న పోలీసులు.**



**బాచుపల్లి ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం పాలయ్యాడు. అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం రోడ్డు మధ్యలో ఉన్న ప్రకటనల హోర్డింగ్ స్తంభాన్ని ఢీకొనడంతో ఈ ఘోరం జరిగింది. పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు.. నల్గొండ జిల్లాకు చెందిన కొమ్ము అజయ్ (19) బాచుపల్లిలోని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌లో హెల్పర్ గా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం 5:00 గంటల ప్రాంతంలో ప్రగతినగర్ నుండి బాచుపల్లి వైపు తన బైక్ (టీ13 జుఖ 9816) పై వెళ్తుండగా, ఇంద్రానగర్ లోని పిస్తా హౌస్ వద్ద అదుపు తప్పి రోడ్డు డివైడర్ పై ఉన్న అడ్వర్టైజ్‌మెంట్ హోర్డింగ్ పోల్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అజయ్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడు. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యం.

**● జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ● మైసమ్మ నగర్‌లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం - కరపత్రాల పంపిణీ. ● గూడు కల్పించి, మౌలిక సదుపాయాలు అందించిన ఘనత సిపిఐదే. ● ప్రజల అభిమానం చూస్తుంటే స్ఫూర్తి కలుగుతోంది - నాయకుల హర్షం.**




**జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 8, (వార్తాప్రభ) :** ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది ఒక్క సిపిఐ పార్టీయేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ స్పష్టం చేశారు. 'ఇంటింటికి సిపిఐ' కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్‌లో నాయకులు పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, పార్టీ చేసిన పోరాటాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ.. మైసమ్మ నగర్, అంజయ్య నగర్ ప్రాంతాల్లో గతంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నప్పుడు సిపిఐ ఆధ్వర్యంలోనే బోర్లు వేయించి నీటి ఇబ్బందులు తీర్చామని గుర్తు చేశారు. వీధి దీపాలు, రోడ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల కల్పనలో పార్టీ ముందుందని పేర్కొన్నారు. పేదలకు గూడు కల్పించిన చరిత్ర సిపిఐదేనని, అందుకే ప్రజలు నేటికీ పార్టీపై అభిమానం చూపుతున్నారని అన్నారు.

**ప్రజల ఆకాంక్ష - స్ఫూర్తిదాయకం** నియోజకవర్గంలో సిపిఐ వంటి ప్రజాపక్ష పార్టీ అధికారంలోకి రావాలని స్థానిక ప్రజలు కోరుకోవడం తమకు మరింత స్ఫూర్తినిస్తోందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేకరించిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, సహాయ కార్యదర్శి హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, నాయకులు నర్సింహారెడ్డి, మల్లేశ్వ, మహేందర్, వెంకటేష్, సహదేవ రెడ్డి, కీర్తి, కొండయ్య, నర్సయ్య, వీరాస్వామి, రాజు, సామెల్, యాదగిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న అడుగులు - పెద్ద విజయాలు!!





పొద్దున్నే లేవండి పిల్లలూ పవిత్రమైన వెలుగులో
పట్టుదలతో ముందుకు సాగండి
పరాక్రమపు దారిలో
చకచక రెడీ అవండి ఛాలెంజ్‌లను జయించే ధైర్యంతో
టకటక తినండి అన్నం తలపులు తీర్చే శక్తితో
పరిగెడుతూ బడికి వెళ్లండి పట్టుదలతో లక్ష్యానికి
పాఠాలు శ్రద్ధగా వినండి ప్రగతికి మార్గదర్శిగా
టీచర్ మాటలే దీపాలు చీకట్లు పారద్రోలే వెలుగులు
తలచుకుని ఆచరించండి తారలు తాకే విజయాలు
పెద్దలకు గౌరవం ఇవ్వండి
పరమ విలువ తెలిసేలా
ప్రేమతో అందరితో ఉండండి ప్రపంచం మీవైపు తిరిగేలా
తల్లిదండ్రుల పేరు నిలబెట్టండి తేజస్సుతో నిలిచే గౌరవం
తప్పు దారులు దాటండి తపనతో చేరే శిఖరం
సమాజ సేవలో ముందుండండి
స్ఫూర్తిగా నిలిచే జీవితంతో
దైవ సేవకు సిద్ధం కండి దివ్యమైన మనసుతో
నిజాయితీ మీ ఆయుధం నిలకడ మీ బలం కావాలి
నిబద్ధత మీ నడకలో నక్షత్రాలు మీవైపు రావాలి
కష్టాలను ఛేదించండి
కీర్తి మీ వెంట నడవాలి
కలలను నిజం చేయండి కాలం మీకు వంగాలి

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని, 9849555485

# సేల్స్ సిబ్బంది కన్నీటి కథ!!

**● రోజుకు 12 గంటల శ్రమ ● జీతం మాత్రం జీవించలేని స్థాయిలో ● నిలబడి పని... నలిగిపోతున్న జీవితాలు ● ఉద్యోగం పేరుతో దోపిడీ బజారు అసలు ముఖం ● చట్టాలు ఉన్నా... అమలు కాని వాస్తవం ● ఇన్సూరెన్స్ లేకుండా ప్రమాదంలో జీవితం ● వేధింపులకు గురైనా... మౌనం తప్ప మార్గం లేదా? ● షాపులు వెలుగుల్లో... ఉద్యోగులు చీకట్లో ● హక్కులు అడిగితే ఉద్యోగం పోతుందనే భయం ● లేబర్ చట్టాల అమలుకు కఠిన చర్యలు అవసరం**




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని పరిధిలోని లక్ష్మీనగర్, కళ్యాణ్ నగర్, ఎన్టిపిసి, 8వ కాలనీ ప్రాంతం వాణిజ్య కార్యకలాపాలకు ప్రసిద్ధి. బట్టల దుకాణాలు, కిరాణా షాపులు, ఫర్నిచర్ షోరూమ్స్, స్టీల్, హార్డ్‌వేర్ స్టోర్లు, బేకరీలు, స్వీట్ హౌసులు, టీ స్టాళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, ఫ్యాన్సీ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్, ఎలక్ట్రానిక్ ఉ మొబైల్ షాపులు, ప్రైవేట్ ఆసుపత్రులు, సినిమా థియేటర్లు ఇలా ప్రతి రంగంలో వందలాది సేల్స్ గర్ల్స్, సేల్స్ బాయ్స్ తమ శ్రమతో ఈ ప్రాంతాన్ని నడిపిస్తున్నారు.

**వాస్తవ పరిస్థితి -- కష్టమే ఎక్కువ, ఫలితం తక్కువ** రోజుకు 10--12 గంటలు నిలబడి పని చేయడం, కస్టమర్ల ఒత్తిడి, యజమానుల టార్గెట్లు ఇవన్నీ సేల్స్ సిబ్బంది రోజువారీ జీవితంలో భాగమయ్యాయి. కానీ జీతాల విషయానికి వస్తే, చాలామంది నెలకు కేవలం 8 వేల నుండి 12 వేల మధ్యే సంపాదిస్తున్నారు. ఇది ప్రస్తుత ఖర్చులకు సరిపోని స్థాయి.

**చట్టాలు ఉన్నా అమలు ఎక్కడ?** భారతదేశంలో ఉన్న మినిమం వేజెస్ యాక్ట్, 1948, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్స్ యాక్ట్ వంటి చట్టాల ప్రకారం కనీస వేతనం ఇవ్వాలి, వారానికి ఒక సెలవు తప్పనిసరి, పని గంటలు పరిమితం చేయాలి, ఓవర్‌టైమ్‌కు అదనపు చెల్లింపు ఇవ్వాలి. కానీ లక్ష్మీనగర్‌లోని అనేక షాపుల్లో ఈ నియమాలు పూర్తిగా పాటించడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇన్సూరెన్స్, భద్రత - చాలా చోట్ల శూన్యం** సేల్స్ గర్ల్స్, బాయ్స్‌కు ఆరోగ్య బీమా లేదా ప్రమాద బీమా అందిస్తున్న షాపులు చాలా తక్కువ. అత్యవసర సమయంలో వైద్య సహాయం లేకుండా ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి.

**మహిళల భద్రత- ఇంకా ప్రశ్నార్థకం** పని ప్రదేశాల్లో మహిళల భద్రతపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సెక్సువల్ హరాస్మెంట్ ఆఫ్ వుమెన్ ఎట్ వర్క్ ప్లేస్ యాక్ట్, 2013 ప్రకారం ప్రతి సంస్థలో అంతర్గత ఫిర్యాదు కమిటీ ఉండాలి. కానీ చిన్న షాపుల్లో ఈ విధానం అమలు కాని పరిస్థితి ఉంది. వేధింపులకు గురైనప్పుడు **పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు** మహిళా హెల్ప్‌లైన్ 1091 కి కాల్ చేయవచ్చు. రాష్ట్ర మహిళా కమిషన్‌ను సంప్రదించవచ్చుఅయినా, చాలా మంది భయంతో ముందుకు రావడం లేదు అనేది వాస్తవం. ఎందుకంటే ఉద్యోగం ఊడుతుంది, వేరే చోట ఉద్యోగం ఇవ్వరు, జీవితం రోడ్డు పాలు అవుతుంది అనే భయం.

**సిబ్బంది వాణి -- వినిపించని బాధలు** పని చేస్తున్నాం... కానీ గౌరవం లేదు. జీతం తక్కువ, సెలవులు లేవు. అనారోగ్యం వచ్చినా పని చేయాల్సిందే అని సేల్స్ గర్ల్స్ తమ బాధను వ్యక్తం చేసారు. మాకు కూడా ఉద్యోగులుగా హక్కులు కావాలి అని సేల్స్ బాయ్స్ సైతం చెపుతున్నారు.

**అధికారులు స్పందించాలి** లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి కనీస వేతనాలు అమలు చేయాలి, పని గంటలు నియంత్రించాలి, మహిళల భద్రతను పర్యవేక్షించాలి, ఇన్సూరెన్స్, ఇతర సదుపాయాలు తప్పనిసరి చేయాలి. లక్ష్మీనగర్‌లో వాణిజ్య రంగం అభివృద్ధి చెందుతోంది... కానీ ఆ అభివృద్ధికి బలమైన పునాది అయిన సేల్స్ సిబ్బంది జీవితం ఇంకా వెనుకబడి ఉంది. వారి కష్టానికి తగిన గౌరవం, హక్కులు, భద్రత కల్పించడం సమాజం, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ బాధ్యత. వారికి న్యాయం జరిగితేనే నిజమైన అభివృద్ధి అనేది జగమెరిగిన సత్యం.

# సంక్షేమ సారథి.. అభివృద్ధికి వారధి!!

**● ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు ● వికలాంగులు, అంగన్వాడీలకు అండగా ప్రభుత్వం ● భారీగా స్కూటీలు, 5జి మొబైల్స్ పంపిణీ ● సాంకేతికతతో సాధికారత... ఆత్మనిర్భరతకు అండ ● ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తూ, సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం గోదావరిఖనిలోని తన క్యాంప్ కార్యాలయంలో భారీ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతి వర్గానికి అండగా నిలుస్తుందని భరోసా ఇస్తూ, వికలాంగుల స్వయం సాధికారత కోసం 18 స్కూటీలు, 7 ల్యాప్‌టాప్‌లు, ఒక 5జి మొబైల్, 2 ట్యాబ్‌లను అందజేశారు. సాంకేతికతతో కూడిన ఈ పరికరాలు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, అదే ఉత్సాహంతో అంగన్వాడీ వ్యవస్థను మరింత డిజిటలైజ్ చేసేందుకు 203 మంది అంగన్వాడీ సిబ్బందికి అత్యాధునిక 5+ మొబైల్స్‌ను



పంపిణీ చేసి పరిపాలనలో పారదర్శకతకు ప్రాధాన్యతనిచ్చారు. ఇదే వేదికపై 37వ డివిజన్‌కు చెందిన ఒక ఆయాకు అంగన్వాడీగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొని, ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి ప్రగతిశీల చర్యలు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దోహదపడతాయని కొనియాడారు. మొత్తానికి రాజ్ ఠాకూర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం అటు వికలాంగులలో, ఇటు అంగన్వాడీ సిబ్బందిలో నూతన ఉత్తేజాన్ని నింపింది.

# నడిరాత్రి నంబర్ ప్లేట్లు లేని "జేసీబీ"ల దౌర్జన్యం!!

**● రామగుండంలో రాజుకున్న పొలిటికల్ సెగ ● ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే ప్రజలు ఊరుకోరు ● దొంగల్లా వచ్చి పేదల పొట్ట కొడతారా? ● తిరగబడండి.. తరిమికొట్టండి ● ఖాకీల కాపలాలో అక్రమ కూల్చివేతలా? ● న్యాయపోరాటానికి మేం సిద్ధం ● అధికారులారా.. మూల్యం చెల్లించుకోక తప్పదు ● బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి**





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం ప్రాంతంలో అర్ధరాత్రి వేళ నంబర్ ప్లేట్లు లేని జెసిబిలతో సామాన్య వ్యాపారుల సముదాయాలను అక్రమంగా కూల్చివేయడం దుర్మార్గమని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఇలాంటి అరాచకాలను సహించేది లేదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. బాధితులకు సంఘీభావం తెలిపిన ఆయన, మున్సిపల్, సింగరేణి అధికారుల అండతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దొంగల్లా పోలీసులను అడ్డుపెట్టుకొని పేదల పొట్ట కొడుతున్నారని, ఇలాంటి గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేతలకు వస్తే తిరగబడాలని, అవసరమైతే నంబర్ ప్లేట్లు లేని జెసిబిలను తగలబెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చట్టబద్ధంగా నిర్మించుకున్న కట్టడాలను కూల్చుతూ న్యాయవ్యవస్థను కించపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రక్షణ కల్పించాల్సిన పోలీసులే అక్రమార్కులకు కాపలా కాయడం సిగ్గుచేటని, అతిక్రమణకు పాల్పడే అధికారులపై భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకవైపు నగరాన్ని సుందరీకరిస్తామని చెబుతూనే, మరోవైపు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయకుండా కాలుష్య కారక బొగ్గు ఆధారిత పరిశ్రమల కోసం సామాన్యులను రోడ్డున పడేయడం దారుణమని, బాధితుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ న్యాయస్థానాల్లోనూ, ప్రజాక్షేత్రంలోనూ రాజీలేని పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు లింక్ రోడ్డులను తక్షణం పూర్తి చేయండి

**-కమిషనర్ కోరిన ఎమ్మెల్యే గాంధీ.**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 8 (వార్తాప్రభ):** మాదాపూర్ న్యాక్ భవనంలోని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ జి.సృజనను, పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా లింక్ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన పలు ప్రతిపాదనలు సమర్పించారు. ముఖ్యంగా హైటెక్స్ నుండి కొత్తగూడా, అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం వరకు, అలాగే ఎన్ హెచ్-65 నుండి శ్రీదేవి థియేటర్ రోడ్ వరకు లింక్ రోడ్లను ప్రాధాన్యతగా పూర్తి చేయాలని కోరారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని, మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# గణితశాస్త్రంలో పీహెచ్‌డీ డిగ్రీ సాధించిన మహాలక్ష్మి కచ్చళ్ళ



**కాప్రా, ఏప్రిల్ 08: (వార్తా ప్రభ)** గణితశాస్త్రంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన మహాలక్ష్మి కచ్చళ్ళడాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ) డిగ్రీను విజయవంతంగా సాధించారు. విశ్వవిద్యాలయం నిర్దేశించిన అన్ని అకాడమిక్ అర్హతలను పూర్తి చేసిన అనంతరం, ఆమెకు ఈ డాక్టరేట్ ప్రదానం చేయబడింది. మహాలక్ష్మి కచ్చళ్ళ సమర్పించిన పరిశోధన గ్రంథం "మాగ్నెటోహైడ్రోడైనమిక్ నాన్-న్యూటోనియన్ హైబ్రిడ్ నానోఫ్లూయిడ్స్‌లో హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ (థర్మోఫోరెసిస్ మరియు బ్రౌనియన్ ప్రభావాలతో)" అనే అంశంపై ఉంది. ఈ పరిశోధనకు డా. పి. శ్రీ రామచంద్ర మూర్తి మార్గదర్శకత్వం వహించారు. ఆమె తన థీసిస్‌ను 2025 నవంబర్ 3న సమర్పించారు. గణితశాస్త్రం మరియు గణాంకాల విభాగానికి చెందిన ఈ పరిశోధన గీతం యూనివర్సిటీ లోని సైన్స్ పాఠశాలలో పూర్తయింది. స్కాలర్ వివరాల ప్రకారం, మహాలక్ష్మి కచ్చళ్ళ (రిజిస్ట్రేషన్ నం: 122062104024) 2020--2021 బ్యాచ్‌కు చెందినవారు. ప్రస్తుతం ఆమె పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేసి "అవార్డెడ్" స్థితిని పొందారు. ఈ సందర్భంగా ఆమెకు అధ్యాపకులు, సహచరులు మరియు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# శుభారంభం




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 8 (వార్తాప్రభ):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గ్రామంలో సామ్రాట్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జై సి రెడ్డి చికెన్ షాప్‌ను మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు ముందుకు రావాలని, వ్యాపారం అభివృద్ధికి నాణ్యత, పరిశుభ్రత, సమయపాలన కీలకమని పేర్కొన్నారు. వినియోగదారుల విశ్వాసం సంపాదించుకోవడం ప్రతి వ్యాపారికి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయిని కలిగి ఉన్న వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, గంజాయిని కలిగి ఉన్న వ్యక్తులను అరెస్ట్ చేసిన సుజాతనగర్ పోలీసులు సాయంత్రం 3.35 గంటల సమయంలో సుజాతనగర్ ఎస్సై రమాదేవి సిబ్బందితో కొత్తగూడెం కు చెందిన షేక్ సమద్ యాకుబ్ పాషా సుజాతనగర్ మండలం దేగలమడుగు గ్రామానికి చెందిన కదురుబోయిన నరసింహారావులను ఇద్దరు వ్యక్తులు నిషిదిత గంజాయితో వేపలగడ్డ లో ధన్వశీతరి కాలేజ్ పక్కన ఉన్న ఖాళీ స్థలం లో విశ్వసనీయ సమాచారంతో ఉన్నారని తెలియటంతో వారి వద్ద నుండి రూ. 7580/ విలువ గల 151.6 గ్రాముల గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని విలేకరులకు తెలిపారు. చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు కేసు దర్యాప్తు చేసి నిందితులను ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టులో హాజరు హాజరు పరిచామని తెలిపారు

**పట్టుబడిన నిందితుల వివరాలు:** 1) షేక్ సమద్ యాకుబ్ పాషా , డ్రైవర్స్ కాలనీ, చాతకొండ, కొత్తగూడెం 2) కుదురుబోయిన నరసింహారావు S/o నాగరాజు, దేగల మడుగు గ్రామం సుజాతనగర్ మండలం

**పరారీలో ఉన్న నిందితుని వివరాలు:** 1.కిరణ్, శేషగిరి నగర్, కొత్తగూడెం ఈ సందర్భంగా ఎస్సై రమాదేవి మాట్లాడుతూ గంజాయి కొనడం అమ్మడం సేవించడం రవాణా చేయడం కలిగి ఉండడం చట్టరీత్యా నేరం అని. గంజాయి కి సంబంధించి సమాచారం తెలిసిన యెడల పోలీస్ వారికి తెలియజేయగలరు. అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# ఎడిటోరియల్

## జనసేన బీజేపీ సీట్ల షేర్ పెరుగుతుందా ?

ఏపీలో మూడు పార్టీలు కూటమిలో ఉన్నాయి. అందులో అతి పెద్ద పార్టీ టీడీపీ. బూత్ లెవెల్ నుంచి పునాది బలంగా ఉన్న పార్టీ టీడీపీ. అంతే కాదు నాలుగున్నర దశాబ్దాలుగా తిరుగులేని శక్తిగా టీడీపీ క్షేత్ర స్థాయిలో పాతుకుని పోయింది. ప్రస్తుతం ఉన్న 175 అసెంబ్లీ సీట్లలో అన్ని చోట్లా టీడీపీకి బలమైన పటిష్టమైన యంత్రాంగం పార్టీకి ఉంది. ఇక జనసేన తన బలాన్ని మెల్లగా విస్తరించుకుంటోంది. బీజేపీ అయితే పొత్తు పార్టీగా ఉంటూ తన బలాన్ని పెంచుకోవాలని చూస్తోంది.అయితే కూటమి పార్టీలకు మహత్తర అవకాశంగా అసెంబ్లీ సీట్ల పెంపు ఉండబోతోంది అని అంటున్నారు. 2029 లో చూస్తే కనుక ఇపుడు ఉన్న 175 సీట్లు కాస్తా 263 సీట్లుగా పెరుగుతాయని అంటున్నారు. దాంతో మూడు పార్టీలకు మంచి రోజులే వచ్చినట్లు అని విశ్లేషిస్తున్నారు. 2024 ఎన్నికల్లో పొత్తుల కోసం ఎన్నో సర్దుబాట్లు దిద్దుబాట్లు చేసుకుని ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా కలసికట్టుగా పని చేయడం వల్ల విజయం సాధ్యమైంది అయితే 2029 నాటికి ఆ పరిస్థితులు ఉండకపోవచ్చు అని అంటున్నారు. మూడు పార్టీలలో ఆశావహులు త్యాగరాజులు కోటి ఆశలు పెట్టుకుని కూర్చున్నారు. సరిగ్గా అలాంటి వారి కోసమే ఈ అదనపు సీట్లు ఉంటాయని అంటున్నారు.దీంతో పెరిగే సీట్ల మీద మూడు పార్టీలలో అందరి దృష్టి ఉంది. జనసేనలో అయితే ఈసారి ఏకంగా డెబ్బై సీట్ల దాకా పోటీ చేస్తామని అంటున్న నాయకులు ఉన్నారు. బీజేపీ అయితే తన బలాన్ని ఏకంగా 30 సీట్ల దాకా పెంచుకోవాలని చూస్తోంది. టీడీపీ పెద్ద పార్టీగా తన సీట్లను కనీసంగా 200 ప్లస్ గా చేసుకోవాలని ఆరాటపడుతోంది. మరి ఈ లెక్కన చూస్తే పెరిగే 263 సీట్లు సరిపోతాయా అన్నది మరో చర్చ. అయితే కూటమి పార్టీలు జాగ్రత్తగానే ఈ సీట్ల పంపకాలను పూర్తి చేసుకుంటాయని అంటున్నారు. దానికి 2024 లో వచ్చిన ఓట్లు అపుడు ఇచ్చిన సీట్ల రేషియో అన్నది ఒక ప్రాతిపదికగా ఉండవచ్చు అని ప్రచారం సాగుతోంది.ఇక 175 సీట్లకు జనసేన 21 సీట్లలో పోటీ చేసి అన్ని సీట్లు గెలిచింది. బీజేపీకి 10 సీట్లు ఇస్తే ఎనిమిది గెలిచింది. మరి 2029లో ఈ సీట్లు పెరుగుతాయా అంటే కచితంగా పెరుగుతాయి. అయితే అవి ఒక రేషియోలోనే పంపిణీ చేసుకోవచ్చు అన్న చర్చ సాగుతోంది. జనసేనకు ఆ విధంగా చూస్తే 21 సీట్లకు రెట్టింపు లభించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అంటే 42 నుండి 45 దాకా అలాగే బీజేపీకి 20 దాకా సీట్లు దక్కే చాన్స్ ఉండొచ్చు అని అంటున్నారు. ఆయా పార్టీలకు ఓట్ల షేర్ వాస్తవ బలాల అధారంగానే ఈ పంపిణీ జరగవచ్చు అని అంటున్నారు. అపుడు టీడీపీ 200 ప్లస్ సీట్లకు పోటీ చేయడానికి వీలు అవుతుందని అంటున్నారు.కూటమి పార్టీలు కలసికట్టుగానే 2029 ఎన్నికల్లో పోటీకి దిగాలని నిర్ణయించుకున్నాయి. ప్రత్యర్థి వైసీపీకి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా చూడాలని పట్టుదలగా ఉన్నాయి. అందువల్ల బలమున్న చోట తమకు పట్టున్న చోట సీట్లు తీసుకుని పోటీ చేయడం మిగిలిన చోట్ల కూటమి పార్టీలకు మద్దతు ఇవ్వడం అన్న ప్రాతిపదికగా ఈ మొత్తం వ్యవహారం ఉంటుంది అని అంటున్నారు. దాని వల్ల 2024 లో వచ్చినట్లుగా సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేటు సాధించే వీలు ఉంటుందని అదే సమయంలో అందరూ విజేతలుగా ఉంటారని భావిస్తున్నారు. మొత్తం మీద చూస్తే అదనపు సీట్ల వల్ల అన్ని పార్టీలకు మంచి అవకాశాలే లభిస్తాయని అంటున్నారు. చూడాలి మరి ఈ ప్రచారం బట్టి ఏమి జరుగుతుందో.

## సిజెఎఫ్ఎస్ భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలి

**ఆత్మకూరు జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ డిమాండ్**



**ఆత్మకూరు ఏప్రిల్ 08 (వార్తాప్రభ)** సిజెఎఫ్ఎస్ భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలంటూ నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఆత్మకూరు ఆర్డీవో బి.పావని కి వినతిపత్రం అందించారు. అనంతరం నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధిష్టానం పిలుపుమేరకు సిజెఎఫ్ఎస్ భూములను కోల్పోయిన రైతులకు సంఘీభావంగా ఈ ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకు వినతి పత్రం అందించామని అన్నారు. సిజెఎఫ్ఎస్ భూములకు గతంలో కూటమి ప్రభుత్వంలోనే పట్టాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేయగా ఆ తర్వాత వచ్చిన వైయస్ఆర్ సీపీ పార్టీ ఆ ప్రతిపాదనను తుంగలో తొక్కి సిజెఎఫ్ఎస్ పొలాల రైతులను ఇబ్బందులకు గురిచేసిందని అందుకోసమే వారికి పట్టాలు ఇవ్వవలసిందిగా నేడు తమ పార్టీ తరఫున విజ్ఞప్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పేమల సురేంద్ర పార్టీ నేతలు గడ్డం వంశీ పాటి రాఘవ నాగరాజు యాదవ్ మదన్ యాదవ్ మావిళ్ళ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## అవ్వాతాతల హిత వచనాలు



అగ్నిలాంటి అవమానము
హృదయాలను దహిస్తుంది
పెనుభూతం అనుమానము
అనుక్షణం వేధిస్తుంది
అమూల్యమైనది స్నేహము
జీవితాన బహుమానము
భగవంతుని దివ్య వరము
తలపెట్టకు ఇల ద్రోహము
అల్పగుణము వెటకారము
చేయొద్దు తృణీకారము

చేతనైతే ఉపకారము
అందించుము సహకారము
ఉన్నతమే క్షమాగుణము
ఉంటేనే క్షేమకరము
తరిమికొట్టును వైరము
సృష్టించును ప్రేమవనము

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు,

# నీటి నాణ్యత విషయంలో రాజీపడేది లేదు

**● వేసవి నేపథ్యంలో ప్రజల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి ● ఆర్‌వో ప్లాంట్లు, తాగునీటి సరఫరా వ్యవస్థలపై అప్రమత్తంగా ఉండాలి ● నిబంధనలు పాటించని ప్లాంట్లపై కఠిన చర్యలు తప్పవు ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేసవి నేపథ్యంలో ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆర్‌వో నీటి శుద్ధి ప్లాంట్లు, తాగునీటి సరఫరా వ్యవస్థల్లో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, నిరంతర పర్యవేక్షణతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, వీఎంసీ ప్రత్యేక అధికారి డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ముత్యాలంపాడు, సత్యనారాయణపురం ఆర్‌వో ప్లాంటును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ప్లాంటుకు నీరు ఎక్కడి నుంచి వస్తుంది? అనుమతుల వివరాలు, ఉపయోగిస్తున్న సాంకేతిక పరికరాలు, పరిశుభ్రత ప్రమాణాలు, నాణ్యత పరీక్షల వ్యవస్థ తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి తాగునీటి సరఫరా వ్యవస్థ నిర్దేశ ప్రమాణాలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు అందించడం అత్యంత ప్రాధాన్యమని.. అన్ని ఆర్‌వో ప్లాంట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, షెడ్యూల్ వివరాలను ప్లాంట్ల వద్ద ప్రదర్శించాలని ఆదేశించారు. తనిఖీల సందర్భంగా నీటి నాణ్యత ప్రమాణాలు, ఫిల్టరేషన్ విధానం, యంత్రాల పనితీరు, శుభ్రత పరిస్థితులు, నిర్వహణ విధానం వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా నడుస్తున్న లేదా నిబంధనలు పాటించని, ప్రమాణాలకు విరుద్ధంగా పనిచేస్తున్న ఆర్‌వో ప్లాంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవిలో తాగునీటి వినియోగం గణనీయంగా పెరుగుతున్నందున, ప్రజలు ఉపయోగించే నీటి నాణ్యతపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారులు, సిబ్బంది దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జ్ సీఈ పి.సత్యకుమారి, సీఎంహెచ్‌వో కె.అర్జునరావు తదితరులు ఉన్నారు.

# గుణదల విద్యుత్ సౌధలో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ నూతన కార్యాలయం ప్రారంభం

**ఎంపీ కేశినేని చిన్ని, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, అధికారులతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్**






**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందించడమే కాకుండా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గుణదల విద్యుత్ సౌధలో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ నూతన కార్యాలయానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కె. విజయానంద్, సీఎండీ పి. పుల్లా రెడ్డి లతో కలసి మంత్రి రవికుమార్ బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. ఏపీసీపీడీసీఎల్ (ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్) నూతన కార్యాలయం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సిబ్బంది సమిష్టి కృషితో విద్యుత్ శాఖకు మంచి పేరు వచ్చిందన్నారు. సుమారు 35 నుండి 40 కోట్ల రూపాయల వ్యయంతో, 65 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక కార్పొరేట్ కార్యాలయాన్ని నిర్మించుకున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, ఆదేశాలు అనుగుణంగా పనిచేస్తూ.. ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం విద్యుత్ ఛార్జీలు పెంచకుండా, నాణ్యమైన విద్యుత్తును నిరంతరం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పవర్ డిస్టర్బెన్స్ (విద్యుత్ అంతరాయం) ఉండకూడదని, లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అందుకు అనుగుణంగా సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. వినియోగదారులలో విద్యుత్ శాఖ పట్ల ఉన్న సానుకూల దృక్పథాన్ని ప్రస్తుతం ఉన్న 80% నుండి 95% పైకి తీసుకెళ్లడమే మా లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. రైతులకు పగటిపూట విద్యుత్ పీఎం కుసుమ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పగటిపూట ఉచిత విద్యుత్ అందించడం కోసం చేపట్టిన టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయన్నారు. రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి, ఆధునిక పద్ధతులు ఉపయోగించి, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని సాధించామన్నారు. పగటిపూట విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉన్నప్పుడు కొనుగోలు చేస్తూ, సాయంత్రం పీక్ అవర్స్‌లో మనమే స్వయంగా జనరేట్ చేసుకుంటూ విద్యుత్ లోటు లేకుండా చూస్తున్నామన్నారు. సోలార్, విండ్ (గాలి మళ్ళీ), మరియు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల (పి ఎస్ పి) ద్వారా విద్యుత్ ఉత్పత్తిని పెంచుతున్నామన్నారు. బ్యాటరీ స్టోరేజ్ కోసం ఇప్పటికే 10 చోట్ల టెండర్లు పిలవడం జరిగిందన్నారు. విపత్తు సమయాల్లో విద్యుత్ సిబ్బంది తమ సేవలు నిరంతరాయంగా అందిస్తున్నారన్నారు. గతంలో వరదలు వచ్చినప్పుడు ముఖ్యంగా విశాఖపట్నంలో తుపాను వచ్చినప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది రేయింబవళ్లు కష్టపడి పనిచేశారన్నారు. దాదాపు 1500 నుండి 2000 మంది సిబ్బంది తమ కుటుంబాలను వదిలి, కేవలం 24 గంటల్లోనే సుమారు 20 వేల విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని కోరారు. పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేసే శాఖగా విద్యుత్ శాఖను మంత్రి రవికుమార్ పేర్కొన్నారు..పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ....రాష్ట్ర వ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు అందిస్తూ మెరుగైన సేవల దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులకు విద్యుత్తు అందించేందుకు పెట్టిన ఇబ్బందులు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. విజయవాడ నగరంలో కూడా అనేక ప్రాంతాల్లో అత్యాధునిక విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌లను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ద్వారా గృహ , పారిశ్రామిక విద్యుత్తు కనెక్షన్‌లకు లో ఓల్టేజీ వంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తోందన్నారు. ఇంకా నగరంలోనూ, జిల్లాలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటు అవసరం ఉందని, ఆయా అవసరాలను మంత్రి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం చేస్తామన్నారు. ఎనర్జీ సెక్రటరీ విజయానంద్ మాట్లాడుతూ... విద్యుత్ కొనుగోలు, అమ్మకాల్లో పారదర్శకత కోసం మానవ ప్రమేయం లేని అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నామన్నారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 14,009 మెగావాట్ల విద్యుత్ గరిష్ట లోడ్ ను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ వేసవిలో విద్యుత్ కు ఎటువంటి అంతరాయం లేకుండా 275 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేశామన్నారు. ఏపీ జెన్కో ప్లాంట్ల సామర్థ్యాన్ని 85-90% కి పెంచామన్నారు. ఏపీసీపీడీసీఎల్ భవనాన్ని 'నెట్ జీరో' కాన్సెప్ట్ తోపాటు సోలార్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా విద్యుత్ ఖర్చు తగ్గించడమే కాకుండా కార్బన్ న్యూట్రాలిటీని సాధించాలనే లక్ష్యంగా పెట్టుకుని నిర్మించామన్నారు. సీఎండి పుల్లారెడ్డి మాట్లాడుతూ.. డిస్కం అధికారులు అందరూ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమం లో టెక్నికల్ డైరెక్టరు మురళీ కృష్ణ యాదవ్, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ టీ వీ ఎస్ ఎన్ మూర్తి, ఫైనాన్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సి. జి.ఎమ్ లు, జిఎమ్ లు పాల్గొన్నారు.

# కావాలని అలజడులు సృష్టిస్తున్నారు

**● కులాలు మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం నా అభిమతం కాదు ● నా వ్యాఖ్యలను వక్రీకరించి మాట్లాడుతున్నారు ● హిందూ స్మశాన వాటిక లో కట్టడాలు చేస్తే భవిష్యత్తు స్థలం సరిపోదు అనేది నా అభిప్రాయం ● నా వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్న చెరుకుమల్లి సురేష్**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి హిందూ స్మశాన వాటికలో శాశ్వత కట్టడాలు నిర్మిస్తే భవిష్యత్ తరాలకు స్థలం సరిపోదని నా వ్యాఖ్యాలను వక్రీకరించి అర్ధజ్ఞానంతో మాట్లాడడం సరికాదని అన్నారు కొండపల్లి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్. బుధవారం కొండపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను అన్ని మతాల మధ్య కొండపల్లిలో పుట్టి పెరిగానని, క్రిస్టియన్ సోదరులు ముస్లిం సోదరుల పండగలకు ఇంటికి వెళ్లి వాళ్ళ ఆత్మీయత పొందిన వాడిన అన్నారు. కరోనా కష్టకాలంలో ఆయా మతాల సాంప్రదాయాలను గౌరవిస్తూ 84 మృతదేహాలను ఖననం చేసి మానవత్వం చాటుకున్నారు.కొండపల్లిలో ఎన్నో సమస్యలపై పోరాడానని అందులో భాగంగా కొండపల్లి హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పై గత నాలుగు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నానన్నారు. ఇక్కడ శాశ్వత కట్టడాలు చేస్తే భవిష్యత్తులో ఖననం చేయడానికి స్థలం మిగలదని ఆవేదనతో వీడియో చేశానన్నారు. స్మశాన వాటికలో ఎవరైనా అంత్యక్రియలు చేసుకోవచ్చని శాశ్వత కట్టడాలు మాత్రమే నిషేదించాలని తన అభిప్రాయం అన్నారు. 2018లో పంచాయతీ దీనిపై తీర్మానం కూడా చేసిందన్నారు. అంతేకాని ఏ మతానికి వ్యతిరేకం కాదన్నారు. అవగాహన రహిత్యం, అత్త జ్ఞానంతో వ్యక్తిగత అభద్రతాభావంతో కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించి రాజకీయం చేస్తున్నారన్నారు.ఇప్పటికీ తన వ్యాఖ్యలపై కట్టుబడి ఉన్నానని ఎవరు కూడా శాశ్వత కట్టడాలు నిర్మించకుండా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్ మాట్లాడుతూ స్మశాన వాటిక అభివృద్ధి పై అందరినీ కలిసి పోరాడుదాం అని, చెరుకుమల్లి సురేష్ వ్యాఖ్యలు అపార్ధం చేసుకున్నారని, సోదరులు ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి స్థానికులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ 1861 ప్రకారం మూడు నెల్లు నిషేధాజ్ఞలు అమలు

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా సజావుగా శాంతిభద్రతలు పరిరక్షించడానికి పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. పోలీస్ కమీషనరేట్ పరిధిలో ది.10.04.2026వ తేదీ నుండి ది.09.07.2026వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు లో ఉంటాయన్నారు.నిషేధాజ్ఞలు అమలు ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధి లో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన మరియు ధర్నా కార్యక్రమాలును పోలీస్ వారి ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదు. నిషేధాజ్ఞలు అతిక్రమించి నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని సి పి హెచ్చరించారు.

## నగర అందాన్ని పెంచాలి, హరితాన్ని పెంపొందించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరం అందాన్ని పెంచేలా, హరితాన్ని పెంపొందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్, భవానిపురం ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర అందాన్ని పెంచేలా వినూత అంశాలతో నూతన వాల్ పెయింటింగ్లు, పెరుగుతున్న ఉష్ణోగ్రతను తగ్గించేందుకు వాతావరణంలో ఉన్న కాలుష్యాన్ని నివారించేందుకు హరితాన్ని పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అన్నారు. మొక్కలని నాటడమే కాకుండా వాటిని సంరక్షించేందుకు ప్రతిరోజు మొక్కలకు నీరు పోస్తుండాలని ఇప్పటివరకు నాటిన మొక్కలను సురక్షితంగా చూసుకోవాలని అన్నారు. ఘాట్లలో పారిశుధ్య నిర్వాహణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.ఆర్ యూనివర్శిటీతో కెబిఎన్ కాలేజీ ఎంఒయూ



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 8:(వార్తా ప్రభ ప్రతినిధి)**అత్యుత్తమ ప్రమాణాలతో పరిశోధనల నిర్వహణ, పేటెంట్లు, జాతీయ ప్రాజెక్ట్ లు తదితర అంశాల్లో ఎస్.ఆర్. యూనివర్శిటీతో కలిసి పనిచేసేందుకు తమ కళాశాల ఆ యూనివర్శిటీ పరస్పర అవగాహన కుదుర్చుకున్నట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. యూనివర్శిటీ రీసెర్చ్ విభాగం అసోసియేట్ డీన్ ప్రఫెసర్ వీర్ల శరచ్చంద్రతో కలిసి ఆమె బుధవారం అవగాహన పత్రాలపై సంతకాలు చేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిహెచ్.డి పరిశోధనలు చేసే రీసెర్చ్ స్కాలర్లకు మార్గదర్శకత్వం వహించటం, సంయుక్తంగా పరిశోధన పత్రాల సమర్పణ, ప్రచురణ, స్టూడెంట్ అండ్ ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్ తదితర అంశాల్లో తమ రెండు సంస్థలూ కలిసి పనిచేస్తాయన్నారు. ఈ ఒప్పందం ఐదు సంవత్సరాల పాటు అమల్లో ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేష్, డాక్టర్ కె.రామకృష్ణ, ఐక్యుఏసి కోఆర్డినేటర్ షమీమ్, రీసెర్చ్ సెల్ డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.సాయికృష్ణ పాల్గొన్నారు

## నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి రవీంద్ర.



**మచిలీపట్నం ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరపాలక సంస్థ కార్యాలయాన్ని రాష్ట్ర గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రతి ఉద్యోగి వారికి కేటాయించిన సీట్లలో చేస్తున్న పనులను అడిగి తెలుసుకుని వారు చేస్తున్న పనులలో పారదర్శకత సమయపాలన పాటించాలని అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయానికి ప్రజల వద్ద నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ కు సిబ్బందికి రాష్ట్ర భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర ఆదేశించారు.వేసవిలో తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలను సమీక్షించారు. మంత్రి వెంట కమిషనర్ బాపిరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధికి రూ.170 కోట్లతో భారీ ప్రణాళిక

**ఖేలో ఇండియా నిధులతో స్టేడియం అభివృద్ధి పనులకు ఎంపీ కేశినేని చిన్ని, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన రాష్ట్ర రవాణా, క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాబోయే మూడు సంవత్సరాలలో ప్రతి నగరం, పట్టణం, గ్రామాల్లో క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడారంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర రవాణా, క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఖేలో ఇండియా నిధులు రూ.19 కోట్ల వ్యయంతో విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ (ఐజీఎంసీ) స్టేడియం లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా, నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, శాప్ ఎండీ భరణి తదితరులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... పార్లమెంట్ ఉభయసభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించిన శుభ సందర్భంలో ఈ కార్యక్రమం జరగడం విశేషమన్నారు. విజయవాడ నగరానికి ఎంతో భావోద్వేగ అనుబంధం కలిగిన ఐ జి ఎం సి స్టేడియం అభివృద్ధిని గత ప్రభుత్వం ఐదేళ్లపాటు నిర్లక్ష్యం చేసిందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు మరలా ప్రాధాన్యత పెరిగిందని, క్రీడాకారులకు గుర్తింపు లభిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా వసతుల కల్పన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అదే రీతిలో విజయవాడలోని ఐజీఎంసీ స్టేడియం అభివృద్ధికి మొత్తం సుమారు రూ. 160 నుండి రూ. 170 కోట్ల వరకు మూడు దశల్లో వ్యయం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో ఖేలో ఇండియా ద్వారా రూ.20 కోట్లు, శాప్ ద్వారా రూ. 20 కోట్లు, మిగిలిన నిధులు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమకూరనున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వ ఐదేళ్లలో ఆగిపోయిన క్రీడా అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడు వేగం పుంజుకున్నాయని, గుంటూరులో ఇప్పటికే శంకుస్థాపన జరిగిందని, త్వరలో శ్రీకాకుళంలో కూడా పనులు ప్రారంభమవుతాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుండి రూ.1000 కోట్ల నిధుల ప్రతిపాదనలు ఉన్నాయని, రెండో విడతలో రూ.100 కోట్లకు పైగా నిధులు వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మంత్రి కొనియాడారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్న విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) నేతృత్వంలో శాప్, నగర పాలక సంస్థ సమన్వయంతో స్టేడియం అభివృద్ధి జరుగుతుండటం అభినందనీయమన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామం, పట్టణం, నగరంలో క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దుతామని తెలిపారు. క్రీడల అబివృద్ధి కోసం ఎంపీ కేశినేని చిన్ని అనేక దఫాలు కేంద్ర క్రీడల శాఖా మంత్రిని కలసి విన్నవించడం జరిగిందన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్ ) మ్యాచ్‌లను అమరావతిలో ప్రారంభించి కడపలో ముగించాలనే ప్రతిపాదనను స్వాగతిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... విజయవాడ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, అమరావతి రాజధానిగా శాశ్వత గుర్తింపు రావడంతో నగరానికి మరింత అభివృద్ధి అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ నగరాల్లో క్రీడా వసతులు మెరుగుపడుతున్నాయని తెలిపారు. స్టేడియాన్ని సుమారు రూ.185 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. అమరావతిలో 2500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ, అలాగే స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 2029 నాటికి విజయవాడ, అమరావతిలో నేషనల్ గేమ్స్ నిర్వహించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పార్లమెంటు సభ్యులు చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో సమర్థవంతమైన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, శాప్ ఎండీ భరణి వంటి యంగ్ డైనమిక్ అధికారులు జిల్లా యంత్రాంగంలో ఉన్నారని, ప్రభుత్వ సహకారం పూర్తిగా ఉంటుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో జిల్లా అభివృద్ధికి ఇంకా అడ్డంకులు ఉండవన్నారు. ఇటువంటి సమర్థవంతమైన యంగ్ అధికారులు జిల్లాలో ఉన్నందుకు తామంతా ఎంతో గర్వంగా ఫీలవుతున్నామని ఎంపీ శివనాథ్ తెలిపారు. శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ... స్టేడియం అభివృద్ధిలో ఎంపీ కేశినేని శివనాథ్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్టేడియం అభివృద్ధి కోసం పలుమార్లు సందర్శించి మార్గనిర్దేశం చేశారని చెప్పారు. ఎంపీ సూచనల మేరకు స్టేడియంలో ఒక బ్లాక్‌కు ప్రముఖ మహిళా క్రీడాకారిణి పేరు పెట్టనున్నట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది నాటికి స్టేడియం పూర్తిగా రూపురేఖలు మారిపోతాయని, అంతర్జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలను నిర్వహించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు, క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు రాష్ట్రంలోని వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డిని, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ని ఘనంగా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దే రామ్మోహన్,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డా. జీ. లక్ష్మీశ, నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్ ఎం. ధ్యానచంద్ర,, శాప్ వీసీ అండ్ ఎండీ ఎస్. భరణి, అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి కోనేరు హంపి, మార్వోలైన్స్ పేమెంట్స్ టెక్నాలజీస్ లిమిటెడ్ డైరెక్టర్ వెల్లంకి రేవంత్, కృష్ణాజిల్లా గ్రంథాలయ పరిషత్తు చైర్మన్ ఎంఎస్ బేగ్, శాప్ డైరెక్టర్లు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మారుతీరామ సొసైటీకి క్వారీ కేటాయించాలి

**- పారిశ్రామికవేత్త కోగంటి సత్యం**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మారుతీరామ క్వారీ వర్కర్స్ సొసైటీకి క్వారీ కేటాయించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ (సత్యం) తెలిపారు. కొండపల్లి శ్రామిక నగర్ (కొత్త గేటు)లోని మారుతీరామ క్వారీ వర్కర్స్ సొసైటీ కార్యాలయం వద్ద బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1984లో ఎన్టీఆర్ ఆధ్వర్యంలో సుమారు 175 కుటుంబాలతో మారుతీ రామ క్వారీ వర్కర్స్ సొసైటీ ఏర్పడిందన్నారు. 2011లో ఈ క్వారీకి నివాసాలు దగ్గరగా ఉన్నాయని క్వారీలు నిలిపివేసినట్లు చెప్పారు. అయితే 2025లో క్వారీ కోసం సొసైటీ సభ్యులు అర్జీ పెట్టారన్నారు. అధికారులు గడ్డమణుగు లోయలో క్వారీ కేటాయిస్తే సొసైటీకి చెందకుండా శ్రీధర్ అనే వ్యక్తి అడ్డు పడుతున్నారని చెప్పారు. దీని ఈ క్వారీ కోసం కలెక్టర్ ను, క్వారీ యజమాని శ్రీధర్ ను కలిస్తే ఆ క్వారీని వదిలేయాలని చెబుతున్నారని తెలిపారు. పోలీసులు, మైనింగ్ అధికారులు వడ్డెరలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. క్వారీ వడ్డెర్ల పేరుమీద ఉన్నా ఎమ్మెల్యే చెప్పినట్లు చేయాలని అధికారులు చెబుతున్నారని మండిపడ్డారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ స్పందించి వడ్డెర్ల క్వారీని వారికే ఇప్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మారుతీరామ క్వారీ వర్కర్స్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వృద్ధురాలి దుర్మరణం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8 (వార్తా ప్రభ ప్రతినిధి):** హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై జూపూడి వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు దుర్మరణం చెందింది. పోలీసుల కథనం ప్రకారం కంచికచర్ల మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన తలపారెడ్డి పుల్లమ్మ (65) హాస్పిటల్ లో ఉన్న కుమార్తెను చూసి రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వేగంగా వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైసిపి వంటి పార్టీ రాష్ట్రంలో ఉండకూడదు

**● స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపిని నామరూపాలు లేకుండా చేయాలి ● ఒకే రాష్ట్రం.. ఒకే రాజధానితోనే అమరావతికి పూర్వవైభవం ● వైసిపి 'మూడు ముక్కల' ఆటకు ప్రజలే శాశ్వత తెర వేయాలి ● శాసన మండలి మాజీ ఛైర్మన్, ప్రభుత్వ సలహాదారులు ఎం ఏ షరీఫ్**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైసిపి వంటి అరాచక పార్టీ రాష్ట్రంలో ఉండకూడదని శాసన మండలి మాజీ ఛైర్మన్, ప్రభుత్వ సలహాదారులు ఏం ఎ షరీఫ్ అన్నారు. తమ సొంత ప్రయోజనాల కోసం ప్రజల ప్రయోజనాలను దోచుకునేందుకు కూడా వైసిపి నాయకులు వెనుకాడదన్నారు. ఆ విషయంలో ఆ పార్టీ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి దిట్ట అన్నారు. అటువంటి పార్టీ రాష్ట్రంలో ఉంటే రాష్ట్ర అభివృద్ధికి విఘాతమని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీని నామరూపాలు చేసే సత్తా ప్రజలకే ఉందన్నారు. వైసిపి మూడు ముక్కలాటకు శాశ్వత తెరదింపేలా టిడిపి శ్రేణులు అందరూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి కూటమి పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని గణపతిరావు రోడ్డులో గల విజయవాడ పార్లమెంటు సభ్యుని క్యాంపు కార్యాలయంకు షరీఫ్ బుధవారం వచ్చారు. ఆయనకు నియోజకవర్గ టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కొద్దిసేపు పార్టీ కార్యకలాపాల గురించి పార్టీ నాయకులు కార్యకర్తలతో షరీఫ్ ముచ్చటించారు. ఈ సందర్భంగా ఫరీఫ్ మాట్లాడుతూ....రాష్ట్రాభివృద్ధికి రాజధాని నిర్మాణమే ప్రాణాధారమని, గత వైకాపా ప్రభుత్వం తన స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని మండిపడ్డారు . అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, లేనప్పుడు మరోలా వ్యవహరిస్తూ వైకాపా ఆడిన 'మూడు రాజధానుల' నాటకానికి ప్రజలే గత ఎన్నికల్లో చరమగీతం పాడారని అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అమరావతి రాజధానిగా ఉండాలని అసెంబ్లీ సాక్షిగా ఓటు వేసిన వైకాపా, అధికారంలోకి రాగానే మూడు ముక్కల ఆట మొదలుపెట్టిందని విమర్శించారు . రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే రాజధాని నిర్మాణం అత్యవసరమని, కానీ గత ప్రభుత్వం ఆ ప్రక్రియను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని ధ్వజమెత్తారు . చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో ప్రజలు మూడు రాజధానుల



ప్రతిపాదనను తిరస్కరించి, కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని నేతలు గుర్తుచేశారు . వైసిపి ప్రభుత్వ పాలన సమయంలో శాసన మండలిలో 29 మంది తెలుగుదేశం సభ్యులు అత్యంత ధైర్యంగా మూడు రాజధానుల బిల్లును వ్యతిరేకించారని తెలిపారు . ఆ సమయంలో వైకాపా నాయకులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, మహిళా సభ్యులను, అధికారులను దుర్భాషలాడుతూ తన పైన కూడా దౌర్జన్యానికి దిగినా, చట్టబద్ధంగా పోరాడి బిల్లును అడ్డుకున్నట్లు షరీఫ్ తెలిపారు . శాసన మండలి ఛైర్మన్‌గా నా వంతుగా నాడు న్యాయం వైపు నిలబడి, శాసనసభ వ్యవహారాల పరంగా ఆనాడు తీసుకున్న నిర్ణయం నేడు రాష్ట్రానికి మేలు చేకూర్చిందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపాకు ఒక్క సీటు కూడా రాకుండా ప్రజలు బుద్ధి చెప్పాలని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఐక్యమత్యంతో పనిచేయాలని ఈ సందర్భంగా షరీఫ్ పిలుపునిచ్చారు . వైసిపికి రాజకీయ సమాధి కట్టడమే ఆ పార్టీకి తగిన రీతిలో రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పడం అన్నారు. శాసన మండలి ఛైర్మన్‌గా ధైర్యంగా శాసన మండలిలో నాడు వైసిపి అరాచకాలకు ఎదురు నిలిచి అమరావతి రాజధాని కౌన్సిల్ బిల్లును అడ్డుకుని సెలక్ట్ కమిటీకి పంపి అనాడు అమరావతిని కాపాడిన షరీఫ్‌ను ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. రాజధాని నిర్మాణంకు ప్రతి కార్యకర్త, నాయకుడు పునరంకితం కావాలని ఈ సందర్భంగా షరీఫ్ పిలుపునిచ్చారు. మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు కమిటీ ఉపాధ్యక్షుడు పాల మాధవ, పార్టీ సీనియర్ నాయకులు కామా దేవరాజు, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుకాశి కిరణ్, మాజీ కార్పొరేటర్లు ఉమ్మడి చంటి, అబ్దుల్ ఖాదర్, సీనియర్ నాయకులు ధనేకుల సుబ్బారావు, బీసీ సెల్ అధ్యక్షులు శివాజీ, టిఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్, మైనారిటీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు అన్సర్ ,చలంరాజు ట్రస్ట్ చైర్మన్ ముదిగొండ శివ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు ఆర్ మాధవ, తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు నసీమా, ప్రధాన కార్యదర్శి పితాని పద్మ, ఐటీడీపి అధ్యక్షులు చైతన్య, మత పెద్దలు ఫరూక్ ఖాన్, నజీర్ అహ్మద్, , డివిజన్ అధ్యక్షులు బడుగు వెంకన్న, కొంచెం దుర్గారావు, జహీద్, నాయకులుగోలి శ్రీనివాసరావు, కుప్పలు గంగాధర్ రెడ్డి, ధనల శ్రీనివాస్, అమరా గోపాలకృష్ణ, బోసు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**సంబరాల నడుమ పలు అభివృద్ధి ప్రారంభోత్సవాలు : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



**ఆత్మకూరు ఏప్రిల్ 08(వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత అమరావతి సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు 20వ తేదీన వైభవంగా నిర్వహిస్తామని సీఎం జన్మదిన వేడుకలపై ఆత్మకూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో పార్టీ శ్రేణులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని పేర్కొన్నారు. సీఎం పిలుపుమేరకు జలధార కార్యక్రమం ద్వారా గ్రామ గ్రామాన చెరువులు సాగునీటి కాలువలు అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఇప్పటికే కాలువలు చెరువుల మరమ్మతుల కోసం నియోజకవర్గంలో 28 కోట్ల నిధులను సాగునీరు కోసం మంజూరు చేసామని తెలిపారు. ఈనెల 20న ఒకవైపు సీఎం జన్మదిన వేడుకలు మరోవైపు అభివృద్ధి పనుల జాతరలో ఆత్మకూరు ఎన్డీఏ కూటమి శ్రేణులంతా ఉత్సాహంగా పాల్గొనాలి తెలిపారు. బూత్ లెవెల్ కార్యకర్త నుంచి పార్టీలోని అన్ని కమిటీల బాధ్యులందరూ సీఎం జన్మదిన వేడుకల్లో భాగస్వాములు కావాలని ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలకు శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అధికారం చేపట్టిన తర్వాత పదవులు పొంది ప్రభుత్వంలో భాగస్వామ్యులైన ప్రతిఒక్కరూ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముందుకు రావాలని తెలియజేశారు. ఆత్మకూరు పట్టణంలోని 23 వార్డులలో మాజీ కౌన్సిలర్లు అందరూ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించి సీఎం జన్మదిన వేడుకలను నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కూడా కార్యకర్తలు అందరూ వేడుకల్లో పాల్గొనేలా నేతలు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు.

## చేజర్లకు మరో అదనపు బస్సు ట్రిప్పులు ఏర్పాటు చేయండి

**ఆత్మకూరు డిపో మేనేజర్ కు ఆదేశాలు... మంత్రి ఆనం**



**చేజర్ల ఏప్రిల్ 08 (వార్తాప్రభ)** అప్పారావు పాలెం మీదుగా చేజర్ల వరకు మరో రెండు అదనపు బస్సు ట్రిప్స్ ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు వన్బిలో బుధవారం జరిగిన సమావేశంలో రవాణా శాఖకు చెందిన ఆత్మకూరు డిపో మేనేజర్ కు మంత్రి ఆనం ఆదేశించారు. ఆత్మకూరు మండలం అప్పారావుపాలెం గ్రామ ప్రజల విద్యార్థుల శ్రామికుల విజ్ఞాపన మేరకు అప్పారావుపాలెం మీదుగా చేజర్ల వరకు ఇకపై అదనంగా మరో రెండు సర్వీసులు ఏర్పాటు చేసే విధంగా తక్షణ చర్యలు చేపట్టవలసినదిగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించారు. ప్రజల రవాణా సౌకర్యార్థం ని దృష్టిలో పెట్టుకొని వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన వారికి సూచించడం జరిగినది.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విజయవాడకు అగ్రస్థానం లక్ష్యం

- **వినూత్న కార్యాచరణతో విస్తృత ప్రజా భాగస్వామ్యంతో అది సాధ్యమే**
- **ప్రతిఒక్కరూ స్వచ్ఛతపై చైతన్యంతో చేయిచేయీ కలపాలి**
- **పరిశుభ్రతతో పాటు హరిత విస్తీర్ణం, టెర్రాస్ గార్డెనింగ్‌పైనా దృష్టిపెట్టాలి**
- **పార్కులు.. మన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఆధారాలు**
- **రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గతేడాది మెరుగైన ర్యాంకులు సొంతం చేసుకున్నామని.. ఈసారి మరింత మెరుగ్గా అగ్రస్థానం లక్ష్యంగా అడుగేసి సత్తా చాటుదామని, వినూత్న కార్యాచరణతో, విస్తృత ప్రజా భాగస్వామ్యంతో ఇది సాధ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన మునిసిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో బుధవారం 30కు పైగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు (ఆర్‌డబ్ల్యూఏ), టెర్రస్ గార్డెన్ అసోసియేషన్ల ప్రతినిధులతో సమావేశం జరిగింది. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి స్వచ్ఛతలో నగర కీర్తిప్రతిష్టలను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రణాళికల అమల్లో ఆర్‌డబ్ల్యూఏల భాగస్వామ్యంపై సమావేశంలో చర్చించారు. అసోసియేషన్ల ప్రతినిధుల సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మెరుగైన ర్యాంకును కైవసం చేసుకోవడం కంటే ఆ ర్యాంకును సుస్థిరం చేసుకుంటూ ముందుకెళ్లడం కష్టమని.. చేయిచేయీ కలిపితే లక్ష్యాల సాధన అసాధ్యమేమీ కాదని పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విజయవాడను దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన నగరం అనేది ప్రభుత్వ బాధ్యతతో పాటు ప్రతి పౌరుడి కర్తవ్యమని స్పష్టం చేశారు. ఇంటి స్థాయిలోనే తడి, పొడి చెత్తను వేరు చేయడం ద్వారా శుభ్రతకు పునాది వేయవచ్చన్నారు. ప్రజలు స్వచ్ఛతపై చైతన్యంతో వ్యవహరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రభుత్వ స్వచ్ఛతా కార్యక్రమాల అమల్లో భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా నగరంలో హరిత విస్తీర్ణాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి కాలనీలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు టెర్రాస్ గార్డెనింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకర జీవనశైలిని సొంతం చేసుకోవచ్చన్నారు.

## మచిలీపట్నాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చి చూపిస్తా

**- 34 పంచాయతీలు, 50 డివిజన్లలో పర్యటనకు శ్రీకారం - గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు తెలుసుకోవడం లక్ష్యంగా పర్యటన**
**- సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది- పోతిరెడ్డిపాలెంలో గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి కొల్లు రవీంద్ర.**



**మచిలీపట్నం ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సంక్షేమం, అభివృద్ధిలో మచిలీపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తున్నానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బందరు నియోజకవర్గంలోని 34 గ్రామ పంచాయతీలు, 50 డివిజన్లలో ప్రతి రోజు పర్యటించేలా ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలి రోజు పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని పొట్లపాలెం, పిల్లారిశెట్టిపాలెం, పోతిరెడ్డిపాలెం, శ్రీనివాస నగర్లో పర్యటించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లలతో మమేకమై వారితో కాసేపు సరదాగా గడిపారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో తాగునీరు, రోడ్లు,డ్రైనేజీ సమస్యల గురించి తెలుసుకున్నారు. సెంటు పట్టాలో ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బందిగా ఉందని చెప్పడంతో అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వ్యవసాయ కాలువల్లో పూడిక తొలగించాలని, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని విన్నవించడంతో అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మచిలీపట్నం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేలా ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. గత ఐదు సంవత్సరాలు నియోజకవర్గంలో అభివృద్ధిని గాలికి వదిలేశారు. అందుకే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్నాం. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేలా చిత్తశుద్ధితో పని చేస్తోంది. గ్రామాలను పచ్చగా మార్చడం ద్వారా మాత్రమే అసలైన అభివృద్ధి సాధ్యమవుతుంది. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. డ్రైనేజీలు, రోడ్ల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాం. డ్రైనేజీ సమస్య లేకుండా చూసుకుంటాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి అందిస్తాం. ఇంటింటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తాం.రాష్ట్రానికి వచ్చే ఆదాయం మొత్తం జీతాలు, పెన్షన్లకే సరిపోతోంది. కేంద్రం నుండి వచ్చే నిధులు వడ్డీలు చెల్లించేందుకు పోతోంది. వృద్ధాప్య పెన్షన్ల కోసం ఏటా రూ.32 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. తల్లికి వందనం పథకానికి రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఉచిత గ్యాస్ కోసం రూ.2500 కోట్లు ఖర్చు అవుతోంది. ఉచిత బస్సు పథకం, అన్నదాత సుఖీభవ లాంటి అనేక పథకాలు పక్కాగా అమలు చేస్తున్నాం. జగన్ రెడ్డి రూ.3000 పెన్షన్ హామీని ఏటా పెంపు పేరుతో దగా చేస్తే.. కూటమి అధికారంలోకి రాగానే అమలు చేసింది. గత ఐదు సంవత్సరాలు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధిని గాలికి వదిలేశారు. కూటమి వచ్చాక చేయాలనుకున్నా అడ్డుకున్నారు. అందుకే భవిష్యత్తులో సమస్య అనేది లేకుండా సన్నాహాలు చేస్తున్నాం. ప్రధాన సమస్యల్ని దశల వారీగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ శాఖ నుండి అవసరమైన నిధులు తీసుకొస్తాం. ప్రధాన రోడ్లు మొత్తం పూర్తి చేశాం. డ్రైనేజీల పనులు పూర్తి చేస్తాం. ఇళ్ల స్థలాలు కూడా అందరికీ అందించి వాటిని పూర్తి చేస్తాం. మచిలీపట్నంలో తాగునీటి సమస్య తీరుస్తాం. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్ని వీలైనంత వరకు అభివృద్ధి చేస్తాం. ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం. ప్రతి గ్రామంలో పర్యటించి ప్రతి సమస్యనూ పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాను. సెంటు పట్టాలో ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బంది ఎదురవుతోందని చెప్పడంతో అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. కొత్త పెన్షన్ల వినతులను కూడా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో గొర్రెపాటి గోపీచంద్ , గోపు సత్యన్నారాయణ , కుంచె దుర్గాప్రసాద్ , గంగాధర్ , మధు , ఆలపాటి రమేష్ , గ్రామ పార్టీ నాయకులు విష్ణు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో సమయపాలన పాటించండి.

- ఇంటి పన్నుల విషయంలో వేగం పెంచండి.
- పచ్చదనానికి నిలయాలు ప్రభుత్వ పార్కులు.
- మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి.



జవహర్ నగర్ ఏప్రిల్ 8: (వార్తా ప్రభ)మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్కిల్ల లో పారిశుద్ధ్య నిర్వహణలో సమయపాలన పాటించాలని ఇంటి పన్నుల విషయంలో వేగం పెంచి అనుకున్న లక్ష్యాలను సాధించాలని, పచ్చదనానికి నిలయాలుగా ప్రభుత్వ పార్కులు నిలుస్తున్నాయని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ యాప్రాల్ వార్డులో బుధవారం కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, కీసర డిప్యూటీ కమిషనర్ వసంతతో కలిసి యాప్రాల్ వార్డు నందు శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పార్కులు తదితర పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రాంతాలలో ఇంటి పన్నులు వసూళ్లలో వేగం పెంచాలని, ప్రజలకు సరియైన అవగాహన కల్పిస్తూ, పారిశుద్ధ్య నిర్వహణ టౌన్ ప్లానింగ్ శానిటేషన్ తదితర కార్యక్రమాల్లో వేగం పెంచాలని సూచించారు. ప్రభుత్వ పార్కులు పచ్చదనానికి నిలయాలుగా నిలుస్తున్నాయని, పచ్చదనానికి పెద్దపీట వేస్తూ పార్కులను సంరక్షించవలసిన బాధ్యత సిబ్బందితోపాటు ప్రజలకు కూడా ఉందని తెలిపారు. సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు సూచించారు. అనంతరం యాప్రాల్ వార్డునంతా కలియ తిరుగుతూ వివిధ పనులను పర్యవేక్షిస్తూ రెవెన్యూ, ఇంజనీరింగ్, శానిటేషన్, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత, శానిటేషన్ డి ఈ మాధవాచారి, ఏఎంసీలు వెంకటేష్, శ్రవణ్, గంగన్న, మధుసూదన్ రెడ్డి, నగేష్ బాబు, యు సి డిపార్ట్మెంట్, ఏసిపి శ్రీనివాస్, టి పి ఎస్ స్రవంతి, ఇంజనీరింగ్, ఏఈలు, సర్కిల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆర్థిక స్వావలంబనకు ఇందిరా క్యాంటీన్లే దారి: కొలన్ హన్మంత్ రెడ్డి

- సుచిత్రలో 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్'ను ప్రారంభించిన హన్మంతన్న.
- తక్కువ ధరకే నాణ్యమైన భోజనం.. మహిళలకు స్వయం ఉపాధి.
- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మహిళా సాధికారత సాధ్యం - హన్మంత్ రెడ్డి.






కుత్బుల్లాపూర్/సుచిత్ర, ఏప్రిల్ 8, (వార్తాప్రభ) :మహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధిని ప్రోత్సహించడమే లక్ష్యంగా సుచిత్రలో ఏర్పాటు చేసిన లి'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్'లి బుధవారం ప్రారంభమైంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లికొలన్ హన్మంత్ రెడ్డిలి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ క్యాంటీన్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

**మహిళా సాధికారతకు పెద్దపీట** ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ప్రజలకు అతి తక్కువ ధరకే శుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలనే గొప్ప సంకల్పంతో ఈ క్యాంటీన్ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి క్యాంటీన్లు మహిళా స్వయం ఉపాధికి ఎంతగానో తోడ్పడతాయని, ఇది మహిళా సాధికారత దిశగా పడిన ఒక బలమైన అడుగు అని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ నాయకుల సందడి** ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దాముని శ్రవణ్ ముదిరాజ్, బేకు శ్రీనివాస్, లక్ష్మీ చౌదరి, మైసిగారి శ్రీనివాస్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, రంగయ్య, బాలప్ప, సుజాత యాదవ్, నాగ, రేవతి, మాధురి, కూన చింటూ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ప్రభుత్వ విద్యాలయాలు... ప్రతిభావంతులకు వేదికలు.

**విద్యతోపాటు పాఠ్యయేతర కార్యక్రమాల లో ముందుండడం అభినందనీయం.**

**జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు అజామొహినుద్దీన్.**




జవహర్ నగర్ ఏప్రిల్ 8: (వార్తా ప్రభ) ప్రభుత్వ విద్యాలయాలు ప్రతిభావంతులకు వేదికలని విద్యార్థులు విద్యతోపాటు పాఠ్యతర కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమని జవహర్ నగర్ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు అజా మొయినుద్దీన్ పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన మహారథి ఇంటర్నేషనల్ ఓపెన్ రేటెడ్ చెస్ ఛాంపియన్షిప్ పోటీల్లో తొమ్మిది పాయింట్లు గాను ఐదు పాయింట్లు సాధించిన జవహర్ నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థి అనిల్, కు దమ్మాయిగూడ కు చెందిన శారదాంబ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనిల్ ని ఘనంగా సన్మానించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో పాఠశాలకు గుర్తింపు తెచ్చినందుకు విద్యార్థిని అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శారదాంబ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంగాధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి తగిన విధంగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మరెన్నో కీర్తి శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సామాజిక కార్యకర్త ఉదయ్ కుమార్ రూ. 2500 అనిల్ కు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, మల్లికార్జునరావు, నర్సింగ్ రావు, విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మాఫియాపై పోలీసుల సర్జికల్ స్ట్రైక్!!

● రామగుండం రైల్వే స్టేషన్లో ముమ్మర తనిఖీలు ● రంగంలోకి దిగిన స్నిఫర్ డాగ్స్.. "ట్రైన్"లో గాలింపు ● మహారాష్ట్ర సరిహద్దుల నుంచి గంజాయి రవాణాపై ఉక్కుపాదం ● ఏసీపీ రమేష్ హెచ్చరిక






పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండం కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, మాదకద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. రామగుండం రైల్వే స్టేషన్ వేదికగా బుధవారం నాడు ఒక భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఏసీపీ ఎం.రమేష్ స్వయంగా రంగంలోకి దిగి పర్యవేక్షించగా, నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్స్ సహాయంతో రైల్వే స్టేషన్ను జల్లెడ పట్టారు. ముఖ్యంగా మహారాష్ట్ర వైపు నుండి వచ్చే రైలు బోగీలు, పార్శిల్ సెంటర్లు, ప్రయాణికుల బ్యాగులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్న డ్రగ్స్ నెట్వర్క్ను కూల్చివేయడమే లక్ష్యంగా ఈ తనిఖీలు సాగాయి. ఇప్పటికే గంజాయి విక్రయించే పాత నేరస్తులపై సస్పెక్ట్ షీట్లు తెరిచి, వారి ప్రతి కదలికపై పోలీసులు గట్టి నిఘా ఉంచారు. ఇతర రాష్ట్రాల నుండి రైల్వే మార్గం ద్వారా జిల్లాలోకి గంజాయి వచ్చే ముప్పు ఉందని గుర్తించిన పోలీసులు, ఆకస్మిక దాడులతో స్మగ్లర్ల నెట్వర్క్ను దెబ్బతీస్తున్నారు. ఈ ఆపరేషన్లో సీఐలు ప్రవీణ్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు సంధ్యారాణి, రమేష్, వెంకట స్వామి, లచ్చన్న, స్పెషల్ పార్టీ సిబ్బంది తమ శక్తియుక్తులను ప్రదర్శించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, జైలు శిక్ష తప్పదని పోలీసులు ఈ సందర్భంగా గట్టి హెచ్చరిక జారీ చేశారు. రైల్వే స్టేషన్ పరిసరాల్లో అడుగడుగునా నిఘా పెంచడమే కాకుండా, ప్రయాణికులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తి లేదా వస్తువు కనిపిస్తే తక్షణమే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నేరరహిత సమాజ స్థాపనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, స్మగ్లర్ల సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. కేవలం తనిఖీలతోనే ఆగకుండా, గంజాయి సాగు చేసే మూలాల వరకు వెళ్లి నెట్వర్క్ను వేళ్లతో సహా పెకిలించి వేస్తామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఆకస్మిక దాడులు ఇకపై నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## క్రికెట్ మైదానంలో రాజకీయ సిక్సర్!!

● తెలంగాణ గళం.. పార్లమెంట్ సమరం ● అంబేద్కర్ ప్రీమియర్ లీగ్లో కిషన్ రెడ్డిపై ప్రశ్నల వర్షం ● సవతి తల్లి ప్రేమ వద్దు.. సమాన వాటా ముద్దు ● ఏపీకి నిధుల వరద - తెలంగాణకు ఎందుకీ మొండిచేయి? ● ఈఎస్ఐ ఆసుపత్రి సాధనకై యుద్ధం ● ఎంపీ గడ్డం వంశీ కృష్ణ





పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సామాజిక సమతా వేదిక నిర్వహించిన 'అంబేద్కర్ ప్రీమియర్ లీగ్' క్రికెట్ పోటీలను ఘనంగా ప్రారంభించిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వివక్షపై నిప్పులు చెరిగారు. పార్లమెంట్ వేదికగా తెలంగాణ హక్కుల కోసం గళమెత్తిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆంధ్ర ప్రాంతానికి నిధుల వర్షం కురిపిస్తూ తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపడం తగదని కేంద్రాన్ని హెచ్చరించారు. రాష్ట్రం నుండి గెలిచిన కిషన్ రెడ్డి, ఇక్కడి ప్రజలకు ఎందుకు న్యాయం చేయడం లేదని ప్రశ్నించిన ఆయన, పదేళ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రంలో 9 విమానాశ్రయాలు ఉంటే తెలంగాణలో ఒక్కటే ఉండటం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి అత్యంత ఆవశ్యకమైన ఈఎస్ఐ ఆసుపత్రికి నిధులు ఇవ్వకపోవడంపై మండిపడ్డారు. కార్మికుల సంక్షేమం కోసం ఆసుపత్రి సాధించే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేస్తూనే, గతంలో కాకా వెంకటస్వామి తెచ్చిన సింగరేణి పెన్షన్ పథకాన్ని మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. విశ్రాంత కార్మికులకు కనీసం రూ.10,000 పెన్షన్ అందేలా కృషి చేస్తానని, అలాగే కార్మికుల చిరకాల వాంఛ అయిన ఆదాయ పన్ను మినహాయింపు అంశాన్ని కూడా పార్లమెంట్లో ప్రస్తావించానని తెలిపారు. నిరంతరం తనపై చూపుతున్న పెద్దపల్లి పార్లమెంట్ ప్రజల ఆశీర్వాదం ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ, వారి గొంతుకగా ఢిల్లీలో పోరాడుతూనే ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఎంపీ.

## విజయవాడ నగర అభివృద్ధికి బాటలు వేసిన తమ్మిన పోతరాజు

**- పోతరాజు 44వ వర్ధంతి కార్యక్రమంలో దోనేపూడి శంకర్, జి.కోటేశ్వరరావు**



విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)నిస్వార్థ నాయకుడు, కమ్యూనిస్టు దిగ్గజం మాజీ ఎమ్మెల్యే తమ్మిన పోతరాజు విజయవాడ నగర అభివృద్ధికి బాటలు వేశారని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నగర కార్యదర్శులు దోనేపూడి శంకర్, జి.కోటేశ్వరరావు కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే తమ్మిన పోతరాజు 44వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం వన్ టౌన్ టీపీ రోడ్డు(కేటీ రోడ్డు)లోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. అమరజీవి తమ్మిన పోతరాజు విగ్రహానికి దోనేపూడి శంకర్, జి.కోటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ విజయవాడ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి కమ్యూనిస్టు పార్టీ శాసన సభ్యులు తమ్మిన పోతరాజు, ఉప్పలపాటి రామచంద్రరాజు, కె. సుబ్బరాజు, షేక్ నాసర్ వలి, తొలి మేయర్ టి. వెంకటేశ్వరరావుతోపాటు కొరగంజి శేఖర్ బాబు వంటి నాయకుల కృషే కారణమని చెప్పారు. నేటి పాలకులు విజయవాడ నగర ప్రాశస్త్యాన్ని, చరిత్రను కనుమరుగు చేసేలా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పించడం సంతోషమేనని, అయితే, విజయవాడను ఒక శిథిల నగరంగా మార్చే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. గ్రేటర్ విజయవాడ చేస్తామని మంత్రి నారాయణ చెబుతున్నారని, అది కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తే గ్రేటర్ విజయవాడ సాధన కోసం, విజయవాడ మహోన్నత చరిత్ర, ప్రాశస్త్యాన్ని కాపాడుకునేందుకు తమ్మిన పోతరాజు స్ఫూర్తిగా ఉద్యమిస్తామని ప్రకటించారు.

**పోతరాజు స్ఫూర్తి, సేవలు అజరామరం** జి.కోటేశ్వరరావు మాట్లాడుతూమాజీ ఎమ్మెల్యే తమ్మిన పోతరాజు స్ఫూర్తితో అనేకమంది యువకులు నేటికి కూడా కమ్యూనిజం- లెనినిజం అజేయమని ఎర్రజెండా చేతపట్టుకుని ముందుకు సాగుతున్నారని చెప్పారు. ఆయన నగర ప్రజలకు, ముఖ్యంగా పాత బస్తీ ప్రాంతానికి అందించిన సేవలు అజరామరమని కొనియాడారు. 1952, 1962 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన తమ్మిన పోతరాజు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయమైన స్థానం పొందారని తెలిపారు. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అంటూ సాగిన ఉద్యమంలో ఎమ్మెల్యే పదవులకు తృణప్రాయంగా రాజీనామా చేసిన కమ్యూనిస్టు పార్టీ శాసనసభ్యుల్లో తమ్మిన పోతరాజు ఒకరని చెప్పారు. ప్రస్తుతం పశ్చిమ నియోజకవర్గంలో మీ ఎమ్మెల్యే ఎవరు? అని పదిమందిని అడిగితే కనీసం శాసనసభ్యుడి పేరు కూడా చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. కానీ తమ్మిన పోతరాజు మరణించి 44 ఏళ్లు అయినా ఆయనను ఇప్పటికి ప్రజలు మరిచిపోలేదని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఏ సమస్య వచ్చినా స్పందించిన తీరే కారణమని వివరించారు. తమ్మిన పోతరాజు స్ఫూర్తితో నగర అభివృద్ధికి, కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గంబ, కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, నగర కార్యవర్గ సభ్యులు డి.వి.రమణ రమణబాబు, తూనం వీరయ్య, ఎస్.కె.నజీర్ నగర నాయకులు మూలి శివన్నారాయణ, రాచకుల శ్రీనివాస్, ముదలి నాగేశ్వరావు, కరోతి వెంకటేశ్వరావు , బెవర శ్రీనివాసరావు , చింతాడ పార్వతి, మోకా దుర్గారావు, బోర రామకృష్ణ, ఆకుల యేసు, పగిడికత్తుల రాము, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కె .ఆర్. అంజనేయులు, ఆటో వర్కర్స్ యూనియన్ జనార్దన్, ఆర్.పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం లో పదవ తరగతి మూల్యాంకనంను తనిఖీ చేసిన కలెక్టర్



అనంతపురం ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న కేఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి మూల్యాంకనాన్ని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఐ.ఏ.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, పదవ తరగతి మూల్యాంకనం ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీ ద్వారా మూల్యాంకన ప్రక్రియ సక్రమంగా జరుగుతోందని నిర్ధారించుకున్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ల చీకటి నిరసన!!

- నిలిచిన విధులు.. నినదించిన కార్మికులు
- 100 శాతం సమ్మెతో దద్దరిల్లిన సర్కిల్ కార్యాలయం
- బ్రిటీష్ రూల్స్ మాకొద్దు అని స్లొగన్స్
- విద్యార్హతకు తగిన గుర్తింపు ఇవ్వాలి అని డిమాండ్




పెద్దపల్లి/ రామగుండం: ఏప్రిల్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండం సర్కిల్ కార్యాలయం ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన నిరవధిక సమ్మె మొదటి రోజు విజయవంతమైంది. స్టాండింగ్ ఆర్డర్ రూల్స్ను రద్దు చేసి, విద్యార్హతను బట్టి కన్వర్షన్ ప్రక్రియ చేపట్టాలని, సంస్థలో అందరికీ ఒకే రకమైన నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రామగుండం డివిజన్, మంథని సబ్ డివిజన్ పరిధిలోని ఆర్టిజన్లు 100 శాతం విధులను బహిష్కరించారు. గత ప్రభుత్వం తమను విలీనం చేస్తామని నమ్మించి బ్రిటీష్ కాలం నాటి నిబంధనలు రుద్దిందని, దీనివల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం ఏర్పాటైన రెండు ఏళ్లలో ఒక్కసారి కూడా చర్చలకు పిలవకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొంకటి శ్రీనివాస్, వడ్డేపల్లి సురేష్, ఆవుల మహేష్, దుర్గం విశ్వనాథ్, ఖలీద్ తదితరులతో పాటు భారీ సంఖ్యలో ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

## షాపూర్ నగర్లో రహదారి ఆక్రమణల తొలగింపు: ఉప కమిషనర్ హెచ్చరిక!

**కమిషనర్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన మున్సిపల్, పోలీస్ యంత్రాంగం.**

**రహదారులపై ఆక్రమణలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు - రామేశ్వర్.**

**ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు విముక్తి కలిగించేలా స్పెషల్ డ్రైవ్.**





గాజులరామారం/షాపూర్ నగర్, ఏప్రిల్ 8, (వార్తాప్రభ) :గాజుల రామారం సర్కిల్ పరిధిలోని షాపూర్ నగర్ ప్రధాన రహదారిపై పాద చారులకు, వాహనదారులకు ఇబ్బంది గా మారిన అక్రమ ఆక్రమణలను అధికారులు బుధవారం తొలగించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

**ఆక్రమణలు చేస్తే కఠిన చర్యలు** ఈ సందర్భంగా ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో రహదారులను ఆక్రమించి వ్యాపారాలు చేయడం లేదా నిర్మాణాలు చేపట్టడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఆక్రమణల వల్ల ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

**సమన్వయంతో అధికారుల చర్యలు** ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందితో పాటు ఏసీపీ సుమిత్ర, టీపీఎస్ మచేందర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు పాల్గొన్నారు. రహదారికి ఇరువైపులా ఉన్న అడ్డుకట్టలను, అక్రమ షెడ్లను యంత్రాల సహాయంతో తొలగించి బాటను సుగమం చేశారు.


## ప్రభుత్వ విద్యాలయాలు... ప్రతిభావంతులకు వేదికలు.

**విద్యతోపాటు పాఠ్యయేతర కార్యక్రమాల లో ముందుండడం అభినందనీయం.**

**జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు అజామొహినుద్దీన్.**





జవహర్ నగర్ ఏప్రిల్ 8: (వార్తా ప్రభ) ప్రభుత్వ విద్యాలయాలు ప్రతిభావంతులకు వేదికలని విద్యార్థులు విద్యతోపాటు పాఠ్యతర కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమని జవహర్ నగర్ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు అజా మొయినుద్దీన్ పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన మహారథి ఇంటర్నేషనల్ ఓపెన్ రేటెడ్ చెస్ ఛాంపియన్షిప్ పోటీల్లో తొమ్మిది పాయింట్లు గాను ఐదు పాయింట్లు సాధించిన జవహర్ నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థి అనిల్, కు దమ్మాయిగూడ కు చెందిన శారదాంబ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనిల్ ని ఘనంగా సన్మానించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో పాఠశాలకు గుర్తింపు తెచ్చినందుకు విద్యార్థిని అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శారదాంబ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంగాధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి తగిన విధంగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మరెన్నో కీర్తి శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సామాజిక కార్యకర్త ఉదయ్ కుమార్ రూ. 2500 అనిల్ కు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, మల్లికార్జునరావు, నర్సింగ్ రావు, విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పూజారి ఎల్లయ్య పై అత్యాకాండము నిరసిస్తూ బిబిఏ నిరసన

● నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి





**విజయవాడ లీగల్,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** అన్నమయ్య జిల్లా పీలేరు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది పూజారి ఎల్లయ్య పై జరిగిన హత్యాకాండను నిరసిస్తూ ది బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులందరూ బైక్ ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీషాని కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అంతేకాక ఈ హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయని అలాగే అడ్వకేట్ ప్రొటక్షన్ యాక్ట్ ని అమలు పరిచేలా తగిన చర్యలు తీసుకోవాలని, వారికి విజ్ఞప్తి చేయగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ విషయాలు అన్నిటిని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి. లక్ష్మీనారాయణ , సెక్రెటరీ వి. కిరణ్ కుమార్ ఇతర గవర్నింగ్ బాడీ సభ్యులు బార్ కౌన్సిల్ మెంబర్స్ సిహెచ్ అజయ్ కుమార్ , గంగా భవాని లు మరియు ఈసీ మెంబెర్స్ పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థులు జాతీయ స్థాయి లో ప్రతిభ కనబరచటం గర్వకారణం

-ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ప్రశంసలు





**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేటనియోజకవర్గంలో పెనుగంచిప్రోలు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఐ ఎన్ టీ ఎస్ ఓ నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలింపిడ్ పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ పరీక్షలో మొత్తం 215 మంది విద్యార్థులు బహుమతులు సాధించడం ప్రత్యేకంగా నిలిచింది.. మొదటి బహుమతి గా ఇద్దరు విద్యార్థులకు టాబ్స్, రెండవ బహుమతి గా ఇద్దరికి స్మార్ట్ వాచెస్,మూడవ బహుమతిగా స్పోర్ట్స్ వాచెస్.నాలుగవ మరియు ఐదవ బహుమతులు తలా 5 మందికి అందజేయబడినవి. అదనంగా ప్రత్యేక మరియు కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణ చంద్రరావు , ఆర్.ఐ వినోద్ కుమార్ , ఏజీఎం మురళీకృష్ణ విద్యార్థులను అభినందిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ:విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం జగ్గయ్యపేట నియోజకవర్గానికి గర్వకారణమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ఈ రోజు సాధించిన విజయాలు విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రుల సహకారం ఫలితమని పేర్కొన్నారు. పోటీప్రపంచంలోనిలదొక్కుకోవాలంటే విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలపైఆసక్తిపెంపొందించుకోవాలని, ఇలాంటి ఒలింపియాడ్ పరీక్షలు వారి ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ప్రతి విద్యార్థి మంచి విద్యను పొందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోలి శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ చుంచు రమేష్ బాబు , పెనుగంచిప్రోలు గ్రామ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్, గుమ్మా వెంకటేష్,వేగినేటి ప్రసాద్, కాకాని శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# గూడూరు మండలంలో కలెక్టర్ డీకే బాలాజీ పర్యటన



**పెడన,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** వంతెన నిర్మాణాల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గూడూరు మండలంలోని పర్ణశాల ప్రధానమంత్రి సడక్ యోజన రహదారి మార్గంలో 3.38 కోట్ల రూపాయల వ్యయంతో పంచాయితీరాజ్ శాఖ నిర్మిస్తున్న 32 మీటర్ల వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిర్మాణంలో ఉన్న వంతెనకు రీబౌండ్ హేమర్ కాంక్రీట్ పరీక్షను నిర్వహించారు. నాణ్యత ప్రమాణాలను వంతెన పైభాగాన క్రింది భాగాన సంబంధిత పరికరంతో స్వయంగా పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రింది భాగంలో నీటితో క్యూరింగ్ చేయడంతో బాగా దృఢంగా ఉందని, పైభాగాన ఇంకా నీటితో క్యూరింగ్ చేయవలసింది ఉందని సూచించారు. వంతెన నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడరాదని నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించి నిర్మించాలన్నారు. తాను ఈ మార్గంలో వెళ్లే సమయంలో మరలా ఒకసారి నాణ్యతను పరిశీలిస్తామన్నారు. చివరి బిల్లు చెల్లింపు చేసే ముందు కూడా పరీక్షిస్తామని అధికారులకు స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు గూడూరు మండల తహసిల్దారు రాజ్యలక్ష్మి, ఎంపీడీవో శైలజ కుమారి పంచాయతీరాజ్ శాఖ డి ఈ ఈ నాగరాజు ఏఈ గోపి తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట

● యువతకు స్వయం ఉపాధికి



**అమలాపురం,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పారి శ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తూ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు మెరు గుపరచడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లో నిర్వహించిన 19 వ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించి సమావేశంలో ఆయన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు ప్రసంగిస్తూ క్వాయర్ (కొబ్బరి పీచు) ఆధారిత ఉత్పత్తుల తయారీ కోసం నిర్మిస్తున్న ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు ఎంఎస్ఎంఈ పార్కు పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏపీఐఐసీ పంచాయ తీరాజ్ విభాగాలు సమన్వయంతో మౌలిక వసతుల ను తరితగతులు కల్పించాలన్నారు. కొబ్బరి పీచు ద్వారా క్వాయర్ బోర్డు సహకారంతో జిల్లాలో అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తుల తయారీ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలన్నారు.క్వాయర్ జియో-టెక్స్టైల్స్ మ్యాట్లు,ఫైబర్ ఫిట్స్ రబ్బరైజ్డ్ క్వాయర్ మెట్రెస్సులు,కుండీలు, అలంకరణ వస్తువులు తయారీ విధానాలను ప్రోత్సహించాలన్నారు. విస్తరాకుల తయారీకి ప్రోత్సాహం పర్యావరణ హితమైన ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇస్తూ,వక్క, అరటి ఆకులతో విస్తరాకులు తయారీ యూనిట్లను నెలకొల్పేలా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కమిటీ సభ్యులకు సూచించారు దీనివల్ల ప్లాస్టిక్ వాడకం తగ్గడమే కాకుండా స్థానిక రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద సముద్రపు నాచు పెంపకం, ప్రాసెసింగ్ కొరకు 200 మంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని మత్స్యశాఖ జిల్లా గ్రామీణ అభివృ ద్ధి సంస్థ అధికారులు ఆదే శించారు. వీరికి సబ్సిడీతో కూడిన రుణాలు, శిక్షణ అందించి, సముద్ర తీర ప్రాంత ప్రజల ఆర్థికాభి వృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. స్థానికంగా ఉత్పత్తి అయ్యే ఖాదీ ఉత్పత్తుల విక్రయాలకు విస్తృత అవకాశాలు కల్పించే దిశగా జిల్లాలోని ఖాదీ, చేనేత ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేసేందుకు ఆర్టీసీ డిపోలు,రైతు బజార్లు ప్రధాన కూడళ్లలో ప్రదర్శన/విక్రయ కేంద్రాల ఏర్పాటుకు ఆయా శాఖల అధికారుల సమన్వయం కోరాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ రాధా మణి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ ఎమ్ ఎస్ ఎం ఇ డైరెక్టర్ అంబటి భూలక్ష్మి,డిపిఓ డి. శ్రీనివాసరావు ఎల్ డి ఎం కేశవ్ వర్మ, డిహెచ్ఓ బి వి రమణ, పంచాయతీరాజ్ ఎస్సీ పులి రామకృష్ణారెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎఫ్ డి బీ ఏర్పాటు పట్ల టీడీపీ జిల్లా నేత లకనం హర్షం



**నాగాయలంక/అవనిగడ్డ,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** నేషనల్ ఫిషరీస్ డివలప్మెంట్ బోర్డ్ ప్రాంతీయ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించడం పట్ల మత్స్యకారుల నేత, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు లకనం నాగాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు బుధవారం ఆయన నాగాయలంక లోని మత్స్య భవనం వద్ద విలేఖర్లతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మేరకు గత ఏడాది కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం ద్వారానే ఎన్ ఎఫ్ డి బి కార్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మంజూరు చేసిందన్నారు. ఎంతో కాలంగా ఈ కార్యాలయం ఏర్పాటు కొరకు ఎదురు చూస్తున్న మత్స్యకారుల కల చంద్రబాబు నాయుడు కృషి తో సాకారం అవుతుందని లకనం స్థానిక మత్స్యకారుల సంఘాల నాయకులతో కలిసి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యాలయం ఏర్పాటు వలన మత్స్యకారులకు ఎన్నో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ సందర్భముగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలుపారు.వారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, మత్స్యకారుల సంఘాల నాయకులు కర్రి కృష్ణమూర్తి, లంకే శ్రీనివాసప్రసాద్, కొల్లు సత్యనారాయణ,సైకం విజయభాస్కర్రావు కొక్కిలిగడ్డ అమలరాజు, నరసింహారావు వాటిపల్లి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# వెలగలేరు హైస్కూల్ కాలనీ లో దాహం కేకలు



మంచినీళ్లు కావాలంటూ ఆందోళనకు దిగిన హైస్కూల్ కాలనీవాసులు

● కాలనీలో మంచినీటి కుళాయిలకు కృష్ణా వాటర్ సరఫరా బంద్

● కాలనీ మొత్తానికి ఒకే ఒక మంచినీటి కుళాయి ఏర్పాటు చేసిన అధికారులు

● అన్ని కుటుంబాలకు ఒక కుళాయి ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నిస్తున్న కాలనీ వాసులు

● గతంలో మాదిరిగా కాలనీకి కృష్ణా వాటర్ సరఫరా చేయాలని వేడుకుంటున్న కాలనీ వాసులు

**జి.కొండూరు,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని చెబుతుంటే అవేమి పట్టించుకోకుండా కొంతమంది అధికారు లు మాత్రం తాగునీటి సమస్యకు కారణమవు తున్నారు.ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండల పరిధిలోని వెలగలేరు గ్రామ శివారు హైస్కూల్ కాలనీలో ఆ కాలనీవాసులు దాహం కేకలు పెడుతున్నారు. గత 12 సంవత్సరాలుగా కాలనీ వసూలకు తాగునీటి సమస్య లేదు.అయితే ఇటీవల ఆ కాలనీకి కృష్ణ వాటర్ సరఫరా నిలిచిపోయింది.ఆ కాలనీలో సుమారు 70 కి పైగా కుటుంబాలు నివాసం ఉంటు న్నాయి. అన్ని కుటుంబాలకు కలిపి కాలనీ ఎంట్రన్స్ లో అధికారులు ఒకే ఒక కొళాయి ఏర్పాటు చేశారు.అందరూ అక్కడికే వచ్చి మంచినీళ్లు పట్టుకు వెళ్ళండని స్థానిక అ.. నాయకులు, అధికారులు హుకుం జారీ చేశారని కాలనీవాసులు చెబుతున్నారు.అన్ని కుటుంబాల కు ఒక కుళాయి ఎలా ఏర్పాటు చేస్తారని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు.కాలనిలో గ్రామ పంచాయితీ వారు ఒక బోరు వేశారని ఆ బోరు వాటరే తాగమని చెబుతున్నారని,అవి త్రాగడాని కి పనికి రావని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీకి వచ్చే కృష్ణా జలాలను నిలిపివేయాల్సిన అవసరమేముంది? ఈ కాలనీ లో ఉండేది మనుషులం కాదా? ఈ పాపాన్ని మూట కట్టుకోవలసిన అవసరం ఏమొచ్చింది ? ఎవరికోసం ఇదంతా చేస్తున్నారు అని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామ పంచా యతీ కార్యదర్శి నుంచి కూడా సరైనసమాధానం లేదని కాలనీవాసులు వాపోతున్నారు.హైస్కూల్ కాలనీ మొత్తానికి కనీసం రెండు గంటలైనా మంచినీరు(కృష్ణా జలాలు)సరఫరా చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఇంటింటికి కుళాయి అన్నారు..ఏది కుళాయి..?

**-షేక్. గౌసియా బి -హైస్కూల్ కాలనీ**



ఇంటింటికి మంచినీటి కులాయి అన్నారు. ప్రతి బజార్ కు డ్రైనేజీ అన్నారు ఏది లేదు. మాకు బోరు వాటర్ వద్దు.ఇదివరకు మంచినీరు ఎలా ఇచ్చారో అలాగే ఇవ్వాలి.వచ్చే వచ్చే నీళ్లు ఆపేశారు. ఎవరో పుణ్యం కట్టుకున్నారు.ఇక్కడ పార్టీలతో సంబంధం లేదు.మాకు మాత్రం న్యాయం జరగాలి.

## డబ్బా బోరు వాటర్ తాగితే దురదలు వస్తున్నాయి:

**-వేమూరి జోజి, హైస్కూల్ కాలనీ**



బోరు వాటర్ తాగితే దురదలు,దద్దుర్లు వస్తున్నాయి.ఇన్నాళ్లు లేవు. మాకు కృష్ణా వాటరే కావాలి.కావాలనే కాలనీ కి కృష్ణా వాటర్ ఆపేశా రు.ఏర్పాటు చేసిన కుళాయి నుంచి వచ్చే వాటర్ కూడా ఉప్పగానే ఉంటున్నాయి. వాటర్ ట్యాంక్ అన్నారు అదీ లేదు. ఇదివరకు ఎలాగైతే కృష్ణా వాటర్ సరఫరా చేశారో అలాగే చేయండి.

## చనమోలు వెంకట్రావు పేదలకు న్యాయం చేసేవారు. మరి వీళ్ళేమి నాయకులో అర్థం కావడం లేదు

**- పల్లె జ్యోతి, వెలగలేరు**



ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఏమవుతున్నాయి. ఆ నిధులతోనైనా ఈ కాలనీకి కనీసం రెండు గంటలైనా కృష్ణ వాటర్ సరఫరా చేయాలి. చనమోలు వెంకట్రావు పేదలకు న్యాయం చేసేవారు.మరి వీళ్ళేమి నాయకులో అర్థం కావడంలేదు.అడిగితే మీకు మంచి నీళ్లు రావు అని కచ్చితంగా చెబుతున్నారు. పేదవారికి మంచి చేసేవాడు నాయకుడు అవుతాడు. మంచినీళ్లు రావు అని చెప్పేవాడు నాయకుడు ఎలా అవుతాడు.



# స్వచ్ఛ సర్వేక్షణ్ కు సమిష్టిగా ముందుకు..

● క్షేత్రస్థాయి సిబ్బంది కీలక పాత్ర పోషించాలి ● సమిష్టిగా పనిచేసి ర్యాంకుల సాధనకు కృషిచేయాలి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**విజయవాడ,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డా. జి.లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వివిధ శాఖధిపతులు, స్వర్ణ వార్డు సిబ్బందితో స్వచ్ఛ సర్వేక్షన్, సమ్మర్ యాక్షన్ ప్లాన్, సెన్సెస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో సూపర్ స్వచ్ఛ లీగ్ అవార్డు నిలబెట్టుకోవడంలో క్షేత్రస్థాయిలో సిబ్బందిది ప్రధాన పాత్రని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ వేసవికి సమ్మర్ యాక్షన్ ప్లాన్ భాగంలో త్రాగునీటి సరఫరా లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, జనగణనలో భాగంగా ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొని దేశాభివృద్ధిలో తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ డి.చంద్రశేఖర్, ఏ. రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇన్చార్జ్ సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, కె.ప్రభుదాస్, కె. షమ్మీ, ఎస్టేట్ ఆఫీసర్ ఏ శ్రీధర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందుల డీలర్ల సమీక్ష సమావేశం







**పత్తిపాడు/గుంటూరు,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** విత్తనాలు, ఎరువులు , పురుగు మందుల డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు( రెగ్యులర్) ఎన్. మోహన్ రావు అన్నారు . బుధవారం ప్రత్తిపాడు మండల వ్యవసాయశాఖ అధికారి కార్యాలయం లో ఏర్పాటు చేసిన. డీలర్ల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ తమయొక్క చెల్లుబాటులో ఉన్న రిటైల్ /హోల్సేల్ లైసెన్స్ పత్రాలు దుకాణంలో అందరికీ కనిపించేలా ఉంచాలని , దుకాణం బయట నామఫలకం పై డీలర్ పేరు, లైసెన్స్ నెంబర్ స్పష్టంగా ఉండాలని.ప్రతి రోజు స్టాక్ వివరాలు ధరల పట్టిక రైతులకు కనిపించేలా ప్రదర్శించాలన్నారు. ప్రతి అమ్మకం ఈపోస్ మిషన్ ద్వారా ఆధార్ ప్రామాణికరణతో జరగాలని. రైతులకు ఒరిజినల్ బిల్లు ఇవ్వాలన్నారు. బిల్లుల పై రైతుల సంతకం (లేక)వేలిముద్ర తీసుకోవాలని,ఎంఆర్పి (వీఞా) కంటే ఎక్కువ ధరకు ఎరువులు , పురుగు మందులు, విత్తనాలు అమ్మరాదన్నారు. రైతులు అడగకపోయి-నా బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు . లైసెన్స్లో పేర్కొన్న అధికారిక గోదాముల్లో మాత్రమే స్టాకులు నిల్వ చేయాలని. అనుమతి లేని ప్రదేశాల్లో నిల్వ చేయడం నేరమన్నారు.తనిఖీ సమయంలో గోదాముల్లో, షాపుల్లో ఉన్న స్టాకులు, స్టాకు రిజిస్టర్లు లో, ఈ పాస్ యంత్రాల్లో స్టాకులు సమానంగా ఉండాలని. తేడాలు ఉంటే స్టాక్ సీజ్ చేయబడుతుందన్నారు. ప్రతి వారం. మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయాలకు స్టాక్ రిపోర్టు సమర్పించాలని. ఈ పోస్ డేటా, రిజిస్టర్లు, గోదాం నిల్వలు ఖచ్చితంగా సరిపోవాలన్నారు. అంతేకాకుండా ప్రతి డీలర్ రైతులకు సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించాలని . భూసార పరీక్షలు ప్రోత్సహించాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేలా కృషి చేయాలని పేర్కొన్నారు.ఎరువుల డీలర్స్ రానున్న ఖరీఫ్ 2026 -27 సంవత్సరంలో యూరియా మరియు డిఏపి ఎరువులను రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలు పరిశీలించి,నకలు కాపీ తీసుకొని విస్తీర్ణము వారిగా, విడతల వారీగా ఇవ్వాలన్నారు.రైతులకు యూరియా/కాంప్లెక్స్ ఎరువులతో పాటు అవసరం లేని బయో-ప్రొడక్ట్స్, మైక్రోన్యూట్రియెంట్స్ బలవంతంగా అమ్మరాదని. బ్లాక్ మార్కెటింగ్, హోర్డింగ్ పూర్తిగా నిషేధమన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన డీలర్ల లైసెన్స్ సస్పెన్షన్ / రద్దు చేయటం తో పాటు స్టాక్ సీజ్ చేసి ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్, 1955 మరియు ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈకార్యక్రమంలో ప్రత్తిపాడు వ్యవసాయాధికారిణి షేక్. సుగుణ బేగం, వట్టిచెరుకూరు మండల వ్యవసాయాధికారిణి సునీత, పెదనందిపాడు మండల వ్యవసాయాధికారి ఐ.సుబ్రహ్మణ్యం ,మూడు మండలాల విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాల డీలర్లు పాల్గొన్నారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188